డా.భూంరెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన మంత్రి శ్రీధర్ బాబు..




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

నకిలీ విత్తనాలు, పురుగు మందులపై విక్రయాలపై సమాచారం ఇవ్వండి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 164 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 09 రూ - 03/- బుధవారం 11 జూన్ 2025

# మోడీ పాలనలో పేదరికం 11.28 శాతానికి తగ్గింది

- దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు
- నీతి ఆయోగ్ రూపకల్పన మోడీ ఆలోచనే
- పన్ను చెల్లింపుదారుల్లో 127 శాతం పెరుగుదల
- భారత రక్షణ వ్యవస్థ సత్తా ప్రపంచ దేశాలకు తెలిసింది
- విజయవాడలో మీడియాతో మాట్లాడిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**విజయవాడ,10 (పీసీడబ్ల్యూ న్యూస్):** దేశంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఏ పాలనలో 2013.-14లో పేదరికం 29.17 శాతం ఉండగా, 2022.-23 నాటికి 11.28 శాతానికి తగ్గి ఏకంగా 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో స్వర్ణయుగానికి అడుగులు పడి 11 ఏళ్లు పూర్తవుతోందని అన్నారు. 2014లో ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ మిగతావి 2లో

# ఢిల్లీలోనే మకాం వేసిన సీఎం రేవంత్

- మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు
- కొందరు మంత్రుల శాఖల మార్పుపైనా చర్చ
- కెసి వేణుగోపాల్, ఖర్గేలతో సిఎం మంతనాలు
- పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్,10 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇకపోతే సోమవారం కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమ య్యారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసుకుం టాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయం కు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు అధిష్ఠానానికి నివేదించారు. అలాగే మంత్రుల మిగతావి 2లో



# నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

- మరోమారు కెసిఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు
- చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు
- భారీ కాన్వాయ్‌తో కెసిఆర్ హాజరయ్యేలా ప్లాన్

**గజ్వేల్,10(పీసీడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. భారీగా జనసమీకరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి మిగతావి 2లో

# బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

- తెలంగాణలో పెట్టుబడులతో షైవా గ్రూప్ భాగస్వామి
- రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూ
- ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు
- ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి




**హైదరాబాద్,10 (పీసీడబ్ల్యూ న్యూస్):** తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చూపించే ప్రభుత్వం అని ఐటీ శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. పెట్టుబడుల విషయంలో ప్రతిప క్షాలు దుష్ప్రచారాలు చేయొద్దని, తెలంగాణకు వచ్చే పెట్టుబడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తో ందని, తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి షైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుందని మిగతావి 2లో

# అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

- ఈ మేరకు సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు డీపీఆర్ సిద్ధం చేయాలి
- మంత్రివర్గ ఉపసంఘం ఆదేశాలు



**హైదరాబాద్,10(పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్‌ను అంతర్జాతీయ సినీ సిటీగా అభి వృద్ధి చేసేందుకు అవసరమైన సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను మంత్రి వర్గ ఉపసంఘం ఆదేశించింది. నగరంలో మరింతగా సినీరంగం అభివృద్ధి చెందాలని ఆశించారు. ఇందుకు తగుచర్యలు అవసరమని అభిప్రాయ పడింది. సినీరంగంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి.శ్రీధర్ బాబుతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. జాతీయ, అంతర్జాతీయ సినీ పరిశ్రమలను ఆకర్షించేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని కేబినెట్ సబ్ కమిటీ- పేర్కొంది. సినిమా షూటింగ్‌లకు పోలీసు, ఫైర్, మున్సిపాలిటీ- తదితర శాఖల అనుమతులన్నీ సింగిల్ విండో పద్ధతిలో అందేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. అనుమతులు పొందేందుకు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలని భట్టి విక్రమార్క మిగతావి 2లో

# ఆషాఢ బోనాలకు 20 కోట్లు విడుదల

- శాఖల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలి
- హైదరాబాద్‌కు పేరు తెచ్చేలి బోనాల నిర్వహణ
- అధికారులతో మంత్రులు పొన్నం, కొండా సురేఖల సమీక్ష



**హైదరాబాద్,జూన్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** నగరంలో ప్రసిద్ధి చెందిన ఆషాఢ పండుగ బోనాల ఉత్సవాలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో బోనాల ఉత్సవాలపై మంగళవారం అన్ని విభాగాల అధికారులతో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్లఉ సమీక్షించారు. బోనాల పండుగ కోసం ప్రభుత్వం రూ. 20 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా గత ఏడాది బోనాల పండుగ జరుపుకున్నామని, ఒకటి రెండు చోట్ల ఇబ్బందులు తలెత్తాయని.. ఈ సారి ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వీఐపీ మూమెంట్‌లో తొక్కిసలాటలు జరుగుతున్నాయని, అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు- చెప్పారు. జోగినీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. గతంలో జరిగిన దానికంటే ఇంకా మంచిగా బోనాల ఉత్సవాలు జరపాలని అనుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ చెప్పారు. సరస్వతి పుష్కరాలు కూడా అద్భుతంగా నిర్వహించామని.. పక్క రాష్ట్రాల భక్తులు కూడా ఎంతో అభినందించారని అన్నారు. అధికారులు సమన్వయంతో ఉండి డ్యూటీ చేయాలని.. సంయమనం పాటించాలని కోరు తున్నామన్నారు. భక్తులతో దురుసుగా మిగతావి 2లో



# హైకోర్టులో హరీష్ రావుకు ఊరట

**- ఎన్నికల పిటిషన్‌ను కొట్టేసిన కోర్టు**

**హైదరాబాద్,జూన్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** హైకోర్టులో మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఊరట లభించింది. ఆయనపై వేసిన ఎన్నికల పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఎన్నికల అఫిడ విట్‌లో హరీశ్‌రావు సరైన వివరాలు ఇవ్వలేదని గతంలో చక్రధర్ గౌడ్ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలో బీఆర్ఎస్ నుంచి హరీశ్‌రావు, కాంగ్రెస్ నుంచి హరికృష్ణ, బీఎస్పీ నుంచి చక్రధర్ గౌడ్ పోటీ చేశారు. అయితే ఈ ఎన్నికల్లో గెలిచిన హరీశ్‌రావు అఫిడవిట్‌లో పూర్తి సమాచారం వెల్లడించకుండా రహస్యంగా ఉంచారని చక్రధర్ గౌడ్ పిటిషన్ దాఖలు చేశారు. తన కుమారుడి వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై తాజాగా మరోసారి విచారణ చేపట్టిన హైకోర్టు.. దాన్ని కొట్టివేసింది. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులపై కాంగ్రెస్ మిగతావి 2లో

# పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా

**- జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమంలో పిసిసి చీఫ్**




**హైదరాబాద్,10 (పీసీడబ్ల్యూ న్యూస్):** పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించారని టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ప్రయత్ని స్తోందని ఆయన పేర్కొన్నారు. షాద్‌నగర్‌లో నిరసన కాలర్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగం పరిరక్షణే ధ్యేయంగా 'జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. దేశ సమగ్రతకు తూట్లు- పొడిచే విధంగా ప్రధాని, అమిత్ షాలు వ్యవహారిస్తున్నారని ఆయన మండిపడ్డారు. అధికారమే పరమావధిగా అధికారం లేకుంటే బ్రతకలేమన్న విధంగా బిజెపి నేతలు వ్యవహారిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ స్వలాభం కోసం బిజెపి నేతలు కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి దేశాన్ని విచ్చినం చేసేందుకు ప్రయత్నిస్తున్నార న్నారు. దేశ విచ్ఛిన్న శక్తుల కుట్రలను తిప్పికొట్టేందుకు ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పిలుపు మేరకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు 'జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్టు- ఆయన తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా చేసిన అభివృద్ధి గురించి చెప్పుకోలేని స్థితిలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉందన్నారు. 400 సీట్లు- వస్తాయని నమ్మ బలికిన బిజెపి నేతలకు ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెపారని అయినా వారిలో మార్పు రాలేదని ఆయన ఎద్దేవా చేశారు. పిసిసి కార్యవర్గంలో 70 శాతం మేరకు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చోటు- కల్పించి సామాజిక న్యాయానికి, మహిళలకు పెద్దపీట వేశామన్నారు.

# అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. థియేటర్లలో తినుబండారాల ధరలను నియంత్రించాలని అధికారులకు ఉపముఖ్య మంత్రి, మంత్రులు స్పష్టం చేశారు. అధిక ధరలకు విక్రయించడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఫిలిం డెవలప్మె ంట్ కార్పొరేషన్‌కు గతంలో ప్రభుత్వం కేటాయి ంచిన 50 ఎకరాల్లో ప్రస్తుతం నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో తెలపాలని కేబినెట్ సబ్ కమిటీ- ఆదేశించింది. సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీపై ఏర్పాటు చేసిన కమిటీని తదుపరి సమావేశానికి పిలిపించాలని తెలిపారు. ఈనెల 14న గద్దర్ ఫిలిం అవార్డుల వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ- సీఎం దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, కమిషనర్ హరీష్, డైరెక్టర్ కిశోర్ బాబు, హోం శాఖ ప్రత్యేక సీఎస్ రవి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టులో హరీష్ రావుకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ, రేవంత్ రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిసారించాలని సూచించారు. అక్రమ కేసులకు భయపడేది లేదని.. ప్రజాక్షేత్రం లో కాంగ్రెస్ నయవంచనను ఎండగట్టి తీరుతామని హెచ్చరించారు. ప్రజల తరపున ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

# బస్ పాస్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి

**- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు**

**హైదరాబాద్,జూన్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** సాధారణ ప్రజలు, విద్యార్థుల బస్ పాస్ చార్జీల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆర్‌టిసి సంస్థ సాధారణ ప్రజలు, విద్యార్థుల బస్ పాస్ చార్జీలు 20 శాతం పెంపు వల్ల పేద ప్రజలపై పెను భారం పడుతుందని తక్కలపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌టిసి బస్ పాస్ చార్జీలు పెంచి ఒక్కో ప్రయాణికుడిపై ప్రతి నెల రూ. 200 వందల నుంచి రూ. 300 భారం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌టిసి బస్సుల్లో పేద మధ్య తరగతి ప్రజలు మాత్రమే ప్రయాణిస్తారని వారికి రాయితీలను ఇవ్వాల్సింది పోయి వారిపై భారం పెంచేలా చార్జీలు పెంచారని విమర్శించారు. కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ ప్రజలపై చార్జీల భారం మోపుతున్నరని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచితంగా ఆర్‌టిసి బస్సుల్లో కోట్లాది మందికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పుకుంటూ ఆర్‌టిసిపై జీవన ప్రయాణం కొనసాగించే వారికి ఆర్థిక భారం మోపుతూ చార్జీలు పెంచిందని అన్నారు. చార్జీల పెంపుపై ప్రభుత్వం, ఆర్‌టిసి సంస్థ పునరాలోచించాలని, పెంచిన చార్జీలను తగ్గించాలని, ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఆర్‌టిసిలో విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలని శ్రీనివాస్ రావు, మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# 14న గద్దర్ అవార్డుల వేడుక

**- ముస్తాబవుతున్న హైటెక్స్ వేదిక**

**హైదరాబాద్,జూన్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** జూన్ 14న గద్దర్ అవార్డుల వేడుకను అంగరంగ వైభవంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి తెలంగాణ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దాదాపు కొంత విరామం తరువాత ప్రభుత్వ అందిస్తున్న తెలంగాణ గద్దర్ అవార్డులు అందుకో నుండడం పట్ల అవార్డుల విజేత లు, తెలుగు సినిమా ప్రముఖులు, తెలుగు సినిమా ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



తమ ప్రతిభను గుర్తించి తగు రీతిలో సత్కరించబోతున్న తెలంగాణ ప్రభుత్వం మీద ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. ఈ వేడుకను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు అత్యంత ఘనంగా జరిపించడానికి తగు ఏర్పాట్లు- చేయిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక వేడుకకు తెలుగు తారాలోకమంతా తరలి రాబోతున్నారు. కొంత విరామం తరువాత సినిమా నటీనటులను, సాంకేతిక నిపుణుల ప్రతిభను ప్రోత్సాహించే సంప్రదాయ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం మళ్లీ శ్రీకారం చుట్టింది. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్‌ను ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. 2024లో విడుదలైన ఉత్తమ చిత్రాలకు వాటిలో నటించి ఉత్తమ ప్రతిభను చూపిన నటీనటులకు, సాంకేతిక నిపుణులతో పాటు- 2014 జూన్ నుండి 2024 డిసెంబర్ 31 వరకు సెన్సారు జరుపుకున్న చిత్రాల్లో కూడా ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి ఇందులో భాగంగా అవార్డ్ ఇవ్వనున్నారు. ఇటీవల విజేతల జాబితాను కూడా ప్రటించారు. కాగా అపూర్వ వేడుక కోసం హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదిక సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది.

# ఢిల్లీలోనే మకాం వేసిన సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం, న్యాయం సహా పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తనకు విద్యుత్తు లేదా విద్యాశాఖ ఇవ్వాలని వివేక్ కోరుతున్నారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద విద్యుత్ శాఖ ఉంది. త్వరలో కొన్ని కార్పొరేషన్ ఛైర్మన్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్లు- తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్లు- తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశుసంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్లు- తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసినట్లు- సమాచారం. అయితే, వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు- జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు-.. మంత్రివర్గంలో స్థానం దక్కుతుందని ఆశించి నిరాశ చెందిన వారి ప్రభావమెంత వారిని శాంతింపజేయడం ఎలా అనే అంశాలపై కూడా కేసీ, రేవంత్ రెడ్డి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. మంత్రివర్గంలో మరో ముగ్గురికి అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన వారికి ఈసారి చోటు- కల్పిస్తామనే నమ్మకం కలిగించాలని రేవంత్ రెడ్డికి కేసీ సూచించినట్లు తెలిసింది. అలాగే.. ప్రస్తుతం కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారి వ్యవహారశైలి, పనితీరు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నట్టు- సమాచారం. ఈ నేపథ్యంలో ఒకరిద్దరి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు- కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఉత్తమ్‌కు పిలుపు రావడంతో అనుమానలు బలపడుతున్నాయి. ఉత్తమ్ నీటిపారుదలతో పాటు పౌరసరఫరాల శాఖ నిర్వహిస్తున్నారు. దీంతో ఆయన శాఖల్లో మార్పులు జరగవచ్చని అంటున్నారు.

# మోడీ పాలనలో పేదరికం 11.28 శాతానికి తగ్గింది

(మొదటి పేజీ తరువాయి)

బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశంలోని అన్ని రంగాల్లో సమాన అభివృద్ధికి బాటలు పడ్డాయని తెలిపారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలన 11 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా విజయవాడలో మంగళవారం జరిగిన సమావేశంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఈ 11 ఏళ్లలో మోడీ నేతృత్వంలో జరిగిన పురోగతి కారణంగా జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించామని పేర్కొన్నారు. **నీతి ఆయోగ్ రూపకల్పన మోడీ ఆలోచనే...** ప్రణాళికా సంఘం స్థానంలో నీతి ఆయోగ్‌ను తీసుకొచ్చి రాష్ట్రాల సమస్యలకు శాస్త్రీయమైన పరిష్కారం అందించేందుకు సమగ్రమైన వ్యవస్థతో నీతి ఆయోగ్ రూపకల్పన మోడీ ఆలోచనేనని కిషన్‌రెడ్డి తెలిపారు. దేశంలో పన్నుల వ్యవస్థలో సంస్కరణల విషయంలో మోడీ ప్రత్యేక చొరవ తీసుకున్నారని గుర్తు చేశారు. అందుకే 2014కు ముందు 32 శాతంగా ఉన్న రాష్ట్రాల పన్నుల వాటాను 42 శాతానికి పెంచిన ఘనత కేంద్రంలోని ఎన్డీయే సర్కారుదేనని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నల్లధనంపై యుద్ధం ప్రకటించి, దీనిలో భాగంగా పెద్ద నోట్ల రద్దు చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తెలిపారు. 2014లో 6.91 కోట్ల మంది పన్ను చెల్లిస్తుండగా, 2024-.25 నాటికి ఈ సంఖ్య 15.66 కోట్లకు పెరగడంతో పాటు మంది పన్ను చెల్లిస్తున్న వారి సంఖ్య 127 శాతం పెరిగిందని వెల్లడించారు. పీఎం కిసాన్ పథకం ప్రారంభించినప్పటి నుంచి 11 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.3.7 లక్షల కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో 19వ విడత కిసాన్ సమ్మాన్ నిధి కింద 9.8 కోట్ల మంది రైతులకు రూ.22 వేల కోట్ల నిధులు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఆహార ధాన్యాల ఉత్పత్తి ఏకంగా 3,310 లక్షల టన్నులకు పెరిగిందని చెప్పారు. **ప్రపంచ దేశాలకు రక్షణ రంగంలో మన సత్తా చాటాం...** దేశ భద్రతకు మోడీ నేతృత్వంలో అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు శత్రుదేశాలతో పాటు, ప్రపంచ దేశాలకు రక్షణ రంగంలో మన సత్తాను చాటిచెప్పే విధంగా అభివృద్ధి చెందామని వివరించారు. 2016లో ఉరి క్యాంప్‌పై ఉగ్రదాడి జరిగిన తర్వాత మన సైన్యం పాక్ ఆక్రమిత కశ్మీర్ లోకి ప్రవేశించి సర్జికల్ స్ట్రయిక్స్ చేసి, పాక్‌కు ముచ్చెమటలు పట్టించిందని తెలిపారు. 2019లో పుల్వామా దాడికి ప్రతీకారంగా బాలాకోట్లో ఎయిర్ స్ట్రైక్ చేసి, ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసిన సంగతి వెల్లడించారు. **ఆయుష్మాన్ భారత్ పథకంలో నాణ్యమైన వైద్య సేవలు** ఆయుష్మాన్ భారత్ పథకం కింద దేశంలోని 50 కోట్ల మంది పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని కిషన్‌రెడ్డి అన్నారు. 75 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ 'ఆయుష్మాన్ భారత్' పథకం పరిధిలోకి తీసుకొచ్చి ఉచితంగా వైద్య సేవలు అందించాలని ప్రధానమంత్రి సంకల్పించారని చెప్పారు. దేశంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు, మరుగుదొడ్లు నిర్మించేందుకు, పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు స్వచ్ఛ భారత్ మిషన్ కింద రూ.95 వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. ఆడపిల్లల సంఖ్యను పెంచి వారికి విద్యను చేరువ చేయాలనే సంకల్పంతో 'బేటీ బచావో-బేటీ పఢావో' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని స్పష్టం చేశారు. ఇంకా ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలను మోడీ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు.

# నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీఅయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు- ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండడంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు- సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు- సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు- చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. ఇప్పటికే ఈటెల, హరీష్‌లతో విచారణ ముగిసింది.

# బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. తెలంగాణలో షైవా గ్రూప్ భాగస్వామిగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. షైవా గ్రూప్, టారానిస్ క్యాపిటల్ కలిపి రాష్ట్రంలో రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమన్నారు. తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఏడాదిన్నరలో రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. ప్రభుత్వంపై నమ్మకంతో పెట్టు-బడిదారులు ముందుకు వస్తున్నారన్నారు. యువత మన ఆస్తి.. వారిలో నైపుణ్యాలు నింపేందుకు స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేశామని తెలిపారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల్లో చూపిస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'పెట్టుబడులు రావడం లేదు, కంపెనీలు పోతున్నాయి అనే విమర్శలకు ఇది కౌంటర్ అన్నారు. తెలంగాణకు వచ్చే పెట్టు-బడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా?. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో యువతకు మరింత ఉపాధి లభించనుంది. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారింది. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దు. పరిశ్రమల వాతావరణాన్ని డిస్టర్బ్ చేయొద్దు. భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో పెట్టు-బడులు తీసుకొస్తాం' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు.

# రాహుల్ ఆశయాలను అనుసరిస్తున్న రేవంత్

**● ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్**

**హైదరాబాద్,జూన్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో హామీలు ఉండవని.. పనిచేసే వారికే పదవులు దక్కుతాయని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. అలాగే రాహుల్ విధానాలకు అనుగుణంగా సిఎం రేవంత్ పనితీరు ఉందన్నారు. ఆయన ఆలోచనలు ముందుకు తీసుకుని వెళుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. హిమాయత్‌నగర్‌లో రూ.60లక్షలతో రోడ్డు పనులను దానం ప్రారంభించారు. అనంతరం ఆదర్శ్ నగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో 150 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దానం మాట్లాడారు. సామాజిక న్యాయం పాటిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గ విస్తరణ చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎస్సీ, బీసీలకు ప్రాధాన్యం కల్పించారు. రాహుల్‌గాంధీ ఆశయాలను రేవంత్ ముందుకు తీసుకెళ్తున్నారని దానం చెప్పారు. జీహెచ్ఎంసీ నుంచి మంత్రి పదవి వస్తుందా అన్న ప్రశ్నకు ఇంకా సమయం ఉందని.. వేచి ఉండాలని సూచించారు. నూతన మంత్రులుగా బాధ్యతలు స్వీకరించినవారికి దానం అభినందనలు తెలిపారు.

# ఆషాఢ బోనాలకు 20 కోట్లు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ దర్శనం చేయించాలన్నారు. గత ఏడాది బోనాల సమయంలో పొన్నం ప్రభాకర్ వీడియో వైరల్ అయిందని.. ఈసారి ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారి తొలి బోనంతో బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. గోల్కొండ జాతర, బల్కంపేట ఎల్లమ్మ తల్లి వార్షిక కల్యాణోత్సవం, లష్కర్, లాల్ దర్వాజ బోనాలు, అమ్మవారి అంబారి ఊరేగింపు, రంగం కార్యక్రమాలు అన్ని సక్రమంగా జరిగేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈసారి బోనాలకు ప్రభుత్వం రూ. 20 కోట్లు- విడుదల చేసిందన్నారు. నూతన దేవాలయాలు యాడ్ అయ్యాయి కాబట్టి ఇంకో 10 శాతం ఫండ్స్ రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎండోన్మెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ చెక్కులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలన్నారు. డ్యూటీ లా కాకుండా ప్రతి ఒక్కరు అమ్మవారి ఆజ్ఞతో సేవ చేస్తున్నామని అనుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం జరగాలని కోరుకుంటు-న్నట్లు- మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ ఏడాది తొలి బోనం జూన్ 26న చారిత్రాత్మక గోల్కొండ కోటలో ప్రారంభం కానుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. తర్వాత వరుసగా బల్కంపేట ఎల్లమ్మ, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు జరగనున్నాయి. బోనాల పండుగను రాష్ట్ర గౌరవానికి మారు పేరుగా మార్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే రూ. 20 కోట్లు- కేటాయించింది. పండుగకు ముందు దేవాలయాల అభివృద్ధికి ఇవ్వబోయే చెక్కులను రెవెన్యూ మరియు ఎండోమెంట్స్ శాఖలు సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ, బల్కంపేట ఎల్లమ్మ ఉత్సవాలపై 'ప్లాన్ ఆఫ్ యాక్షన్' సిద్ధం చేయాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో బోనాల పండుగ విజయవంతంగా జరిగితే, ఇది హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని తీసుకొస్తుంది అని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. అందరూ బాధ్యతగా తమ పనిని నిర్వహించి, నృత్యాలు, ఊరేగింపులు, సంప్రదాయ వేడుకలతో బోనాలను ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు.

# విపత్తు నిర్వహణ హైడ్రాకు అప్పగింత

**హైదరాబాద్,10 (పీసీడబ్ల్యూ న్యూస్):** విపత్తు నిర్వహణ అంతా ఒకే గొడుగు కింద ఉండాలని ప్రభుత్వం ఆదేశించిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. వర్షాకాలం అత్యవసర బాధ్యతల అప్పగింతపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. జీహెచ్ఎంసీ పరిధి మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లను హైడ్రాకు అప్పగించినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో 300 ప్రాంతాల్లో వరద నీరు నిలుస్తోంది. మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లపై గతంలో పర్యవేక్షణ ఉండేది కాదు. వరద నీరు.. చెరువులు, నాలాల్లోకి మళ్లించే వ్యవస్థ సరిగా లేదు. వరద నీరు నిలిచే ప్రాంతాల్లో ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేశాం. ఈ ఏడాది వర్షాకాలంలో సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని రంగనాథ్ పేర్కొన్నారు.

# మున్సిపాలిటీ పరిధిలోని పరకాల, మాదారం శివారు వ్యవసాయ భూములకు ఆర్ఓఆర్ 13(B) 13(C) చట్టంను అమలు చేయాలి

**● మాజీ మూడో వార్డు కౌన్సిలర్ పొరండ్ల సంతోష్**

**పరకాల, జూన్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణం 2013 వ సంవత్సరంలో గ్రామపంచాయతీ నుండి నగర పంచాయతీగా అవతరించింది. గతంలో సాదా బైనమ తో అనేక వ్యవసాయ భూములు క్రయ విక్రయాలు జరిగాయని, పరకాల శివారు సుమారు 3000 ఎకరాలు మాదారం శివారు సుమారు 2000 ఎకరాలతో విస్తీర్ణం కలదు, గత" 12 సంవత్సరాల నుండి పరకాల పట్టణంలో సాదా బైనామా అమలు చేయకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతూ.. పట్టాదర్ పాస్ బుక్ లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నోచుకోలేక పోతున్నారని మాజీ మూడో వార్డు కౌన్సిలర్ పోరండ్ల సంతోష్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రైతుబంధు, రైతు బీమా, సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు, బ్యాంకు వ్యవసాయ రుణాలను, పడించిన ధాన్యాన్ని విక్రయాలు చేసినప్పుడు పట్టాదారు పాస్ పుస్తకాలు కావాలని, సంబంధిత అధికారులు అడగడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో తీవ్ర మనోవేదనకు గురవుతూ, రైతులు తీవ్ర స్థాయిలో తమ ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. 2014 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన అనంతరం సాదా బైనామాను అమలు పరుస్తామని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పుడు రైతులు హర్షం వ్యక్తం చేశారని, కానీ అప్పటి రాష్ట్ర ప్రభుత్వము మున్సిపాలిటీలో సాదా బైనామ అమలు చేయకపోవడంతో రైతులకు శాపంగా మారింది అన్నారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ధరణి పేరుతో రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే ధరణి బంగాళాఖాతంలో పారిస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించగానే రైతులు సంతోషం వ్యక్తం పరుస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొని రావడం జరిగింది. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కేవలం తన అమాత్యలకు అప్పటి రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు తన నియోజకవర్గ పాలకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ భూములకు ప్రత్యేక జీ వో ద్వారా సాదా బైనామను అమలు చేయించుకోవడమైనది అదే జీ వో ను పరకాల మున్సిపాలిటీకి వర్తింపజేసే విధంగా ప్రత్యేకమైన చొరవ తీసుకోవాలని, పరకాల స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని రైతుల పక్షాన పోరండ్ల సంతోష్ కోరారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ధరణిని రద్దు చేసి, భూభారతి చట్టం అమలులో తీసుకురావడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్న క్రమంలో సాదా బైనామాలు అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, హనుమకొండ జిల్లా కలెక్టర్



ని రైతుల పక్షాన విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.





# డా.భూంరెడ్డి పార్థీవదేహానికి నివాళు లర్పించిన మంత్రి శ్రీధర్ బాబు..

**కరీంనగర్ టౌన్, జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** డా.భూంరెడ్డి మరణం తీరని లోటని వైద్య వృత్తితో పాటు సామాజిక సేవకై వారి జీవితం మొత్తం అవిరళ కృషి చేశారని అన్నారు. వారు ఏంఎస్ చదువుతున్న రోజుల్లో ఢిల్లీలోని ఎయిమ్స్ లో గోల్డ్ మెడలిస్ట్ పట్టా అప్పటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ చేతుల మీదుగా అందుకొని ఆరోజుల్లో అనారోగ్య కారణాలతో జవహర్ లాల్ నెహ్రూ ఆసుపత్రిలో చేరిన సమయంలో డా.భూంరెడ్డిని స్వయంగా పిలిపించుకుని వైద్య సేవలు పొంద డం గర్వించదగ్గ విషయం అని అన్నారు. మా తండ్రి శ్రీపాద రావుకి కూడా మంచి మిత్రులని అన్నారు. వారి మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వారి కుమారుడు సూర్య నారాయణ రెడ్డిని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.





# దేశినేని హనుమంతరావు చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు

**హన్మకొండ, జూన్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన దేశినేని అచ్యుత్ తండ్రి దేశినేని హనుమంతరావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా.., మంగళవారం వినాయక కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించిన సంతాప సభ , దశదిన కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి ఎమ్మెల్యే నాగరాజ్ పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంతాప సభలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. హనుమంతరావు కి నేను పోలీస్ అధికారిగా పనిచేసే సమయంలో మంచి సన్నిహిత సంబంధం మంచి మనిషి అందరిని కలుపుగోలుగా ఎవరితో భేదాభిప్రాయాలు లేకుండా జీవించిన వ్యక్తి మన హనుమంతరావుని వారి లేని లోటు తీర్చడం చాలా కష్టమని ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించారు. ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు, నాయకులు, బంధువులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావుపై ఎన్నికల పిటిషన్ కొట్టివేత పట్ల హర్షం

**● బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు**



**హనుమకొండ, జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావుపై దాఖలైన ఎన్నికల పిటీషన్ ను హైకోర్టు కొట్టి వేయడం పట్ల భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సుదీర్ఘకాలంగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తు ప్రజల మన్ననలను పొందిన కూనమనేని 2023 శాసనసభ ఎన్నికలలో కొత్తగూడెం నియోజకవర్గం నుండి రెండవసారి అత్యధిక మెజారిటీతో విజయం సాధించి అసెంబ్లీలో వ్యవసాయ కార్మిక కర్షక ఉద్యోగుల శ్రమజీవుల యువజనుల విద్యార్థుల మహిళల అన్ని వర్గాల ప్రజల సమస్యలపై గళ మెత్తుతున్నారన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ప్రజా సమస్యల పరిష్కారానికి వారు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కూనమనేని విజయాన్ని జీర్ణించుకోలేని స్వార్థపర శక్తులు ఆయన ఎన్నికల అఫిడవిట్ లో తప్పులు ఉన్నాయని ఎన్నికను రద్దు చేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా సుదీర్ఘంగా విచారణ చేసిన తర్వాత సోమవారం నాడు కూనమనేని పై పెట్టిన పిటిషన్ ను కొట్టివేస్తూ రాష్ట్రంలోని అత్యున్నత న్యాయస్థానం తీర్పుఇవ్వడం జరిగిందని, దీనిని ప్రజా విజయంగా భావిస్తున్నామన్నారు. ప్రజల అభిమానంతో ఎన్నికలలో గెలువలేక దుర్బుద్ధితో స్వార్థ చింతనతో ఇలాంటి పిటిషన్స్ వేసే వారికి ఈ తీర్పు గొడ్డలి పెట్టు లాంటిద న్నారు .ఇలాంటి సముచితమైన తీర్పులతో న్యాయ వ్యవస్థ పై ప్రజలలో మరింత గౌరవభావం, విశ్వాసం పెరుగుతుందన్నారు. న్యాయాన్ని రక్షించే విధంగా తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులకు వెంకట్రాములు ధన్యవాదాలు తెలియజేశారు.

# మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ జన్మదిన వేడుకలు



**హనుమకొండ, జూన్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ బిక్షపతి పుట్టినరోజు రోజు సందర్భంగా అతిథి మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ హన్మకొండ బిక్షపతి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ .. సమాజంలో ప్రతి ఒక్కరూ జన్మదినం పెళ్లిరోజు లాంటి శుభకార్యాలకు పార్టీల పేరుతో వేలాది రూపాయలు దుర్వినియోగపరచకుండా వృద్ధాశ్రయం లోని వృద్ధులకు , అనాధాశ్రమంలోని పిల్లలకు , మానసిక వికాస కేంద్రంలోని దివ్యాంగులకు ఒక పూట ఆహారం అందించాలని సూచించారు . తన జన్మదినం సందర్భంగా 50 మంది దివ్యంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉమ్మడి వరంగల్ పవన్కళ్యాణ్ జిల్లా అధ్యక్షుడు తాళ్లపెల్లి అర్జున్ గౌడ్ పుల్యాల నరేష్ ఎండిగా శ్రీకాంత్ శివ ప్రభాకర్ సందీప్ ప్రణయ్ రాజకుమార్ చరణ్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన- ప్రగతి బాట

**● భూభారతి గ్రామ సభలకు విశేష స్పందన వస్తుంది: ● తొర్రూర్ తాసిల్దార్ వెల్లడి**









**తొర్రూరు ప్రతినిధి, జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం ప్రజా పాలన ప్రగతి బాట భూభారతి గ్రామ సభలకు విశేష స్పందన లభిస్తుందని తొర్రూర్ తహసిల్దార్ వెల్లడించారు. ఈ కార్యక్రమం 3తేదీన ప్రారంభమైనదని 15వ తేదీ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. భూభారతి గ్రామసభలో మంగళవారం గుర్తురు గ్రామంలో నిర్వహించడం జరిగిందని ఎంతోమంది వారికి ఉన్న సమస్యలను తీర్చుకునేందుకు వస్తున్నారని ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులందరూ సమస్యల కొరకు వచ్చిన వారికి సంపూర్ణ వివరాలు అందించడంతో వారికున్న సమస్యలకు పరిష్కార మార్గం దొరికినట్లుగానే భావిస్తున్నామని అంటున్నారు. గుర్తురు గ్రామంలోని ఒక రైతు రాఘవులు 1994లో ఒకరి వద్ద భూమి కొనుగోలు చేయడం జరిగిందని ఆ భూమికి సంబంధించిన పట్టేదారులు తీసుకువస్తే సమస్య పరిష్కారం అవుతుందని తహసిల్దార్ పేర్కొనడంతో భూభారతి చట్టంలో తన సమస్య పరిష్కారం అవుతుందని ఆనందం వ్యక్తం చేశారు. మరో రైతు సీతారాములు 15 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన భూమి సాదా బైనామాలు తన పేరు ఇప్పుడు కనిపించిందని 15 సంవత్సరాల నుండి తహసిల్దార్లు ఎంతోమంది బదిలీ అయినప్పటికీ కూడా తన పని పూర్తి కాకపోవటంతో నిరాశకు గురయ్యారని అన్నారు. వారి సమస్యకు పరిష్కార మార్గంగా ఇప్పటి ఎమ్మార్వో భూభారతి చట్టంలో న్యాయం జరుగుతుందని తెలపడంతో తన సమస్యకు పరిష్కారం అయ్యేలా ఉందని పేర్కొన్నారు.ఇప్పటివరకు జరిగిన గ్రామసభలలో అత్యధికంగా వచ్చిన దరఖాస్తులలో కుందూరు సోమవారం 154, అరిపిరాల 150, గుర్తురు 163 ఇప్పటివరకు మూడు గ్రామాలలో భూ సమస్యల కొరకు వచ్చిన దరఖాస్తులు. ఈ ప్రక్రియ 15వ తేదీ వరకు కొనసాగుతుందని వారికున్న సమస్యను గ్రామ సభలలో తెలుపలేని వారు తాసిల్దార్ కార్యాలయంలో కూడా వారి సమస్యను పరిష్కరించుకునే వీలు కలుగుతుందని ఇది ఒక రోజు సమస్య కాదని నిరంతరం మీ సమస్యలకు తాసిల్దార్ కార్యాలయంలో పరిష్కారం దొరుకుతుందని అన్నారు.

# నకిలీ విత్తనాలు, పురుగు మందులపై విక్రయాలపై సమాచారం ఇవ్వండి

**● వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**హనుమకొండ, జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందింతే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న వేళను దృష్టిలో వుంచుకోని రైతన్న నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు చర్యలకై వరంగల్ కమిషనరేట్ పోలీసులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన ప్రచార పోస్టర్లను మంగళవారం పోలీస్ కమిషనర్ అధికారులతో కలసి ఆవిష్కరించారు. ఈ నకిలీ విత్తనాల నియంత్రణకై వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన చేస్తూ ఎవరైన వ్యాపారస్థులు, సంస్థలు, వ్యక్తులు రైతన్నను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను, పురుగు మందులు విక్రయిస్తుతే పిడి యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడం జరుగుతుందని. నకిలీ విత్తనాలను విక్రయాలను నియంత్రియించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని. ఇప్పటికే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం ఒక కోటి 23 లక్షల విలువ నకిలీ పురుగు మందులు, విత్తనాలతో పాటు పెద్ద ఎత్తున గడ్డి మందును స్వాధీనం చేసుకోవడం తో పాటు 14మంది నిందితులను అరెస్ట్ చేసి జైలుకు తరలించడం జరిగిందని. ఇకపై ఎవరైనా నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఫోన్ నంబర్ 7799848333 ఫోన్ నంబరకు సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా వుంచబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీ లు జితేందర్ రెడ్డి, డేవిడ్ రాజు, ఇన్స్ స్పెక్టర్ విశ్వేశ్వర్ పాల్గొన్నారు.



# మూత పడిన ప్రభుత్వ పాఠశాల పునఃప్రారంభం

**- ఎం.ఇ.ఓ దేవేంద్ర చారి**

**బయ్యారం,జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండల పరిధిలో సుమారు 22 సంవత్సరాలుగా మూతపడ్డ మోట్లగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎం.ఇ.ఓ దేవేంద్ర చారి మంగళవారం పునః ప్రారంభించినట్లు తెలిపారు.గత కొన్ని రోజులుగా మొట్ల గూడెం గ్రామంలో బానోత్ రాజు– బేబీ దంపతులతో ఇంటింటికి తిరిగి గ్రామ పెద్దలను, పంచాయతీ కార్యదర్శిని,పిల్లల తల్లిదండ్రుల సహకారంతో 13 మంది పిల్లలను పాఠశాలలో నమోదు చేయించి పునః ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, అంగనవాడి టీచర్, రాజు , బేబీ,గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న వారికి నోటీసులు

● పిసిడబ్ల్యూ కథనాలకు స్పందన ● ఎస్సై తిరుపతి

**బయ్యారం, జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** గత కొన్ని రోజులుగా బయ్యారం బస్టాండ్ సెంటర్లో ఇల్లందు -మహబూబాబాద్ ప్రధాన రహదారికి ఇరువైపులా పుట్ పాత్ ఆక్రమించి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న చిరు వ్యాపారులకు, ఇతర నిర్మాణాలు చేపట్టి వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నట్లు పోలీసుల దృష్టికి రావడంతో ఎస్సై తిరుపతి తమ సిబ్బందితో రోడ్డు అక్రమి ంచిన వారికీ మంగళవారం నోటీసులను నేరుగా అందచేశారు. నోటీసులు అందుకున్న వారు వారం రోజుల్లో ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా ఆర్అండ్ బి రహదారి డ్రైనేజీ అవతల షాపులు ఉండాలని లేని ఎడల చట్ట పరంగా చర్యలు తీసుకో వడం జరుగుతుందని తెలిపారు.పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టిపిసిసి జనరల్ సెక్రటరీగా రహేమత్ హుస్సేన్...



**కరీంనగర్ జిల్లా జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** టీపీసీసి జనరల్ సెక్రటరీగా కరీంనగర్ జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత రహేమత్ హుస్సేన్ నియామ కమయ్యారు. ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. 1980లో ఎన్.ఎస్.యు.ఐ కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించి 45 ఏళ్ల దీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతగల కార్యకర్తగా పార్టీ అభివృద్ధికి ఆయన ఎంతగానో కృషి చేస్తున్నారు. సేవాదళ్, డిసిసి, పీసీసీ కమిటీల్లో ఆయన క్రియాశీలకంగా పనిచేశారు.

# దేశినేని సంతాప సభలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య





**హనుమకొండ, జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ వినాయక కన్వెన్షన్ లో సీనియర్ నాయకులు దేశినేని హనుమంతరావు సంతాప సభ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడి యం శ్రీహరి, కె ఆర్ నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి తో కలసి వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.... హనుమంతరావు తమకు అత్యంత ఆప్తులు, తమ కుటుంబంలో ఒకరని అన్నారు. వారి మరణం తమ కుటుంబానికి తీరానికి లోటన్నారు. మా నాన్నగారు కడియం శ్రీహరి గారికి హనుమంతరావు ఒక సోదరుడు అన్నారు. వారు క్యాన్సర్ తో బాధపడుతున్నా.. ఎన్నడు ఆ ధైర్య పడలేదని తెలియజేశారు. వారి కుమారుడు అచ్చుత్ నాకు సొంత సోదరుడని వారికి ఎల్లప్పుడు మా కుటుంబం అండగా ఉంటుందని ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, స్థానిక ప్రజాప్రతి నిధులు, నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పోగుల శ్రీనివాస్ రాజకీయ నిబద్ధత కార్యకర్తలకు స్ఫూర్తిదాయకం

● సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి



**మహబూబాబాద్ జిల్లా, కురవి జూన్10(పి.సి.డబ్ల్యూ న్యూస్):** పోగుల శ్రీనివాస్ క్రమశిక్షణ, అంకిత భావం, తన రాజకీయ నిబద్ధత కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు సిపిఐ కురవి మండల సమితి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన పోగుల శ్రీనువాస్ సంతాప సమావేశం జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా విద్యార్థి యువజన రంగాలలో పనిచేసి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యునిగా అనేక ఉద్యమాలలో యాశీలకంగా పాల్గొని డోర్నకల్ నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ విస్తరణకు తన వంతు పాత్ర పోషించాడని , వారి కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందనీ అన్నారు.ఈనెల 15న రాజోలు గ్రామంలో సంతాప సభ నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూణంనేని సాంబశివరావు హాజరవుతారని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, బుడమ వెంకన్న,తురక రమేష్ ,దూది కట్ల సారయ్య, బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు నిలిగొండ నాగేశ్వరరావు, బండారి రమేష్ తది తరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణతో ఆరోగ్యకరమైన జీవితం

● పుట్టినరోజు వేడుకలకు మొక్కలు నాటాలి

● హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే సమ్మయ్య



**హనుమకొండ, జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు వేడుకలకు మొక్కలు నాటాలనీ, దీంతో పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవితం ఏర్పడుతుందని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే సమ్మయ్య పేర్కొన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని బుడగ జంగాల కాలనీ అంగన్వాడీ టీచర్, సామాజిక కార్యకర్త కోటోజు జ్యోతిరాణి కుమారుడు సాయికిరిటి జన్మదినం సందర్భంగా హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ సమ్మయ్య ఆధ్వర్యంలో మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, వార్డ్ అధికారులు నూనే రమేష్, రొడ్డ సురేష్, అందే రవీందర్, వెంకటరమణ, రజిత, నాగమణి, అనుషలు పలు రకాల ఔషధ మొక్కలను మున్సిపల్ ఆవరణంలో నాటడం జరిగింది. ఎవరైనా జన్మదిన, వివాహ వేడుకలకు కేకులు కట్ చేసి డబ్బులు దుబారా చేస్తే బధలు ఆరోగ్యాన్ని ఇచ్చే ప్రజాసంక్షేమాన్ని ఆశించి విరివిగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలి అన్నారు. జ్యోతి రాణి గత 20 ఏళ్లుగా తమ పిల్లల పుట్టినరోజుకు మొక్కలు నాటడం సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం ఆనవాయితీగా రావడం అభినందనీయమన్నారు.మరియు విద్యార్థిని విద్యార్థులు చదువుకోవడానికి వీలుగా జ్యోతి రాణి సుమారు 10,000 రూపాయల విలువ గల పోటీ పరీక్షల పుస్తకాలను హుజురాబాద్ లైబ్రరీకి అందజేయడం జరిగిందనీ, ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టేందుకు ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మండల యాదగిరి, సీనియర్ పాత్రికేయులు ఆనుమాస రాజేందర్, పరాంకుశం కిరణ్ కుమార్, గడ్డం హర్షవర్ధన్, చిలుకమారి సత్యరాజు, కె శ్రీధర్, సబ్బని వెంకటేష్, భాషబోయిన రాజు, ఆయుర్వేద వైద్యుడు సుధాకర్, అంగన్వాడీ టీచర్లు సుకన్య, సబిత, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం

● మాట ఇచ్చి నిలబెట్టుకున్న రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ● సీఎం రేవంత్ చొరవతో బలహీన వర్గాలకు మంత్రి వర్గంలో ప్రాధాన్యం ● బహుజనులకు అందులో ముఖ్యంగా ముదిరాజ్ లకు పెద్ద పీట వేసిన కాంగ్రెస్ పార్టీ కి రుణపడి ఉంటాం ● స్థానిక సంస్థల ఎన్నికల్లోను అన్నివర్గాలకు ప్రాధాన్యత: నీలం మధు ముదిరాజ్ ● రాహుల్ గాంధీ, రేవంత్,పీసీసీ చిత్రపటాలకు పాలాభిషేకం





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణ మంత్రి వర్గ కూర్పులో బహుజనులకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ మహేష్ గౌడ్ గార్ల చిత్రపటాలకు చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్, కరీంనగర్,రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, మెదక్,జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ఎన్ఎంఆర్ యువసేన సోషల్ మీడియా ప్రతినిధులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఎన్నికల ముందు అన్ని వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ బహుజన రాజ్యాధికారం సాధిస్తామని ప్రకటించిన రాహుల్ గాంధీ అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు.తెలంగాణ మంత్రి వర్గంలో సామాజిక సమీకరణల ఆధారంగా బీసీ ముదిరాజ్ నుంచి వాకాటి శ్రీహరి,ఎస్సీ సామాజిక వర్గం నుంచి వివేక్ వెంకటస్వామి,అడ్లూరి లక్ష్మణ్ లకు మంత్రి పదవులు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే బడుగు బలహీన వర్గాల నాయకులకు ముఖ్యంగా ముదిరాజ్ బిడ్డకు మంత్రి వర్గంలో పెద్ద పీట వేశారని కొనియాడారు.బీసీ కుల గణన చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిన రేవంత్ సర్కార్ జనాభా దామాషా ను ఆచరణలో పెట్టీ మంత్రి వర్గంలో అన్ని కులాలను భాగస్వామ్యులను చేశారని వివరించారు.బహుజనులకు పెద్ద పీట వేసిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలంతా రుణపడి ఉంటామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ అన్ని కులాలకు అవకాశాలు కల్పించాలని కోరారు.

# ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

● సమీక్షకు ముందు ఆస్పత్రి ప్రస్తుత పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ● ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ లకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించిన ఎంపీ కడియం కావ్య








**హనుమకొండ, జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి కమీటీ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డితో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. సమీక్ష సమావేశానికి ముందు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఆసుపత్రిలోని పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్, నవజాత శిశువులకు అందిస్తున్న వైద్యసేవలు, గదులతోపాటు ల్యాబ్ లు, పలు విభాగాలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఐపీ, ఓపీ సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలు పెంచాలన్నారు. పలువురు గర్భిణులు, బాలింతలతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం గురించి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.... 16 సంవత్సరాల తరువాత మొదటిసారి కాంగ్రెస్ పాలనలోనే ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి పట్ల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు. అత్యవసర మందులు, బ్లడ్ హాస్పిటల్‌లో అందుబాటులో ఉంచాలని సూచించారు. శానిటేషన్ వ్యవస్థ మెరుగుపర్చాలని, తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని తెలియజేసారు. పేషెంట్లకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు అందించడంతో పాటు ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ, ఆసుపత్రి సూపరిండెంట్, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లుల విడుదల విషయంలో జిహెచ్ఎంసి కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్

● శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోరడేని SE శంకర్ నాయక్‌ని కలిసిన మెట్టు కుమార్ యాదవ్ ● డివిజన్‌లో గల సమస్యలను, పెండింగ్ పనులను కమిషనర్ కు వివరించిన కార్పొరేటర్ ● పటాన్ చెరువు డివిజన్ పరిధిలో పర్యటిస్తానని తెలిపిన కమిషనర్ హేమంత్.





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):**శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోరడేని, SE శంకర్ నాయక్ ని ఈ రోజు పటాన్చెరువు 113వ డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పటాన్ చెరువు డివిజన్ పరిధిలోని కాలనీలలో పెండింగులో ఉన్న అభివృద్ధి పనులు, రోడ్లు,నాలా,డ్రైనేజీ వ్యవస్థ వ్యవస్థల సమస్యలను జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డేకి వివరించడం జరిగింది.సమస్యను విన్న కమిషనర్ హేమంత్ స్పందిస్తూ ఈ నెల 11వ తేదీన పటాన్చెరువు డివిజన్ పరిధిలో పర్యటిస్తానని తెలియజేయడం జరిగింది.

# పటాన్చెరు డివిజన్‌లోని పలు కాలనీలలో పర్యటించిన కార్పొరేటర్ మెట్టు






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):**పటాన్చెరువు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో మంగళ వారం ఉదయం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని APR నేచర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ స్థానిక కాలనివాసులతో ముఖాముఖి మాట్లాడి కాలనీలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కాలనీలో పలు చోట్ల రోడ్లపై చెత్త పేరుకుపోయిందని,పిచ్చి మొక్కలు పెరిగాయని తెలియజేయగా కార్పొరేటర్ కాలనీలో పర్యటించి పరిశీలించడం జరిగింది.కార్పొరేటర్ వెంటనే జి హెచ్ ఎమ్ సి అధికారులకు ఫోన్ చేసి పేరుకుపోయిన చెత్తను అలాగే వేపుగా పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని, విద్యుత్ స్థంబాలపై అతికించిన పోస్టర్లు, పబ్లిసిటీ బ్యానర్లు కూడా వెంటనే తొలగించాలని జి హెచ్ ఎమ్ సి అధికారి డాక్టర్ విజయ రామ్మోహన్ ని కోరడం జరిగింది.అనంతరం కృషి డిఫెన్స్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ మెట్టుకు మర్యాద స్థానిక కాలనీవాసులతో ముచ్చటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.కాలనీలోని పలు సమస్యలను కాలనీవాసులు కార్పొరేటర్ కి తెలియజేయగా, జి హెచ్ ఎమ్ సి అధికారులతో సమీక్షించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని కార్పొరేటర్ కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటైజెషన్ సూపర్వైజర్ పవన్, సూపర్వైజర్ విజయ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ లడ్డు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మాన్ని, సంస్కృతిని, సమాజాన్ని సంరక్షించిన వీరుడు చత్రపతి శివాజీ...

- చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం రోజున హిందూ సామ్రాజ్య దినోత్సవం...
- నేటి దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్న అనేకమంది నాయకులకు శివాజీయే ఆదర్శం..
- ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముక్ జిన్నా సత్యనారాయణ రెడ్డి





**కరీంనగర్,జూన్10(పిసీడబ్ల్యూ న్యూస్):** హిందూ ధర్మాన్ని, హిందూ సంస్కృతిని , హిందూ సమాజాన్ని సంరక్షించిన వారిలో అగ్రగన్యుడిగా పేరు గాంచిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని, క్షత్రియ రాజులందరికీ అధిపతిగా శివాజీ నీ కీర్తించారని , ఆ క్రమంలోనే చత్రపతి బిరుదులు ప్రధానం చేశారని , చక్రవర్తి అయిన శివాజీ మహారాజ్ పట్టాభి శక్తుడైన జేష్ట శుద్ధ త్రయోదశి నాడు హిందూ సామ్రాజ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముక్ జిన్నా సత్యనారాయణ రెడ్డి తెలిపారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరీంనగర్ నగర శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని వైశ్య భవన్లో హిందూ సామ్రాజ్య దినోత్సవం ప్రోగ్రాం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య వక్త హాజరైన ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక దినోత్సవాన్ని హిందూ సామ్రాజ్య దినోత్సవం గా ఎందుకు జరుపుకుంటున్నామో తెలుసుకోవాలంటే ప్రతి ఒక్కరికి శివాజీ పట్టాభిషేకానికి ముందు, తర్వాత చరిత్ర తెలియాలన్నారు. మొగలులు, నిజాములు, ఆదిల్ షా ల పాలన లో భారతీయులు , ప్రత్యేకించి హిందువులు మహిళల అత్యాచారాలు, భయంకరమైన ఊచకోతలను, విధ్వంసాలను చవిచూశారని తెలిపారు. బలవంతపు మతమార్పిడులు, వనరుల దోపిడి, భూముల ఆక్రమణ, దేవాలయాల ధ్వంసం, సాంస్కృతిక స్థలాల విధ్వంసం, ఇస్లామిక్ షారియా చట్టం అమలు అప్పటి భారత దేశంలో ఎక్కడ చూసినా సర్వసాధారణ మై పోయిన దృశ్యాలేనన్నారు. భారతదేశంలోని అత్యధిక భూభాగం దురాక్రమణదారుల చేతిలోకి వెళ్లిపోయి , హిందువులు సమస్తం కోల్పోయిన సందర్భమది . తమ సామర్థ్యం, తమ బలం , తమ ధర్మ మార్గం అన్నింటి పైన నమ్మకం కోల్పోయిన హిందువులలో ఆత్మస్థైర్యాన్ని నింపిన ఏకైక నాయకుడు చత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు. హిందూ అస్తిత్వం తుడిచిపెట్టుకుపోతుందన్న దశలో శివాజీ నేతృత్వంలో మరాఠా సామ్రాజ్యం నిలబడిందన్నారు. బలమైన శత్రువులను సైతం ఓడించి హిందువు నిలబడగలడు చత్రపతిగా సామ్రాజ్యాన్ని , పరిపాలించగలడు అని శివాజీ నిరూపించారని తెలిపారు. ముస్లిం దురాక్రమణదారుల పాలనను అంతం చేసి, హిందూ సామ్రాజ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా శివాజీ మహారాజ్ స్థాపించిన సామ్రాజ్యపు లక్ష్యం కొనసాగిందన్నారు. భారత చరిత్రను ఇస్లామికరించే ప్రయత్నాన్ని తిరగరాసింది శివాజీ యే నన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ హిందువుల ఆత్మగౌరావా న్ని, సంస్కృతిని పునరుద్ధరించారని తెలిపారు. ఏ దేశం నుంచైనా దాని సాంస్కృతిని, ధర్మాన్ని తొలగించడం సాధ్యం కాదని, ఆత్మగౌరవాన్ని తొలగించడం అసాధ్యమన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ మనకు నేర్పింది ఏమిటంటే. విదేశీ దురాక్రమ దారులు మన ఆత్మగౌరం మీద దాడి చేస్తే మనం కచ్చితంగా స్పందించాలి, బానిసత్వపు సంకెళ్లను తుడిచివేయాలి, మన ఆత్మ గౌరవాన్ని పునరుద్ధరించుకోవాలి. అందుకే శివాజీ మహారాజ్ మనకు ఆదర్శం, హిందూ ధర్మాన్ని పరిరక్షించడానికి తను చేసిన కృషి వల్లనే ఆయన మనకు ఎప్పుడూ గుర్తుండిపోతారని తెలిపారు. శివాజీ అంటే పరాక్రమం, వీరత్వం, యోజన, ధర్మబద్ధ పరిపాలన, సాహసం, ధైర్యం, శక్తి , బుద్ధి, అసాధారణ నాయకత్వమన్నారు. శివాజీ తను జీవించి ఉన్న కాలం లోని అనేకమంది వీరులకు సాటి రాజులకు ప్రేరణ, అది నేటికీ కూడా అనేక దేశాల వారికి శివాజీ ఆదర్శం, అది వియత్నాం లాంటి దేశాలకు కావచ్చు లేదా ఇజ్రాయిల్ లాంటి దేశాలకు కావచ్చు అన్నారు. శివాజీ గొప్ప శిష్యుడుగా కూడా కనబడతారని, అతనికి మొదటి గురువు తన తల్లి అయిన జిజియా మాత, శారీరక రాజకీయ యుక్తులను నేర్చుకున్నవి దాదాబాయి కొండదేవ్ దగ్గర, ఆధ్యాత్మిక మైన విషయాలను సమర్ధరామదాసు,భక్తతుకారం వద్ద నేర్చుకొని తన దైన శైలిలో హిందూ ధర్మానికి కొత్త జీవాన్ని ఇచ్చిన మహోన్నత వ్యక్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. కష్టపడి రాజ్యాన్ని కేవలం ఒక ధర్మకర్తగా కాషాయ ధ్వజానికి ప్రతినిధిగా పరిపాలన కొనసాగించి తనకంటూ ఏమి ఆలోచించని స్వార్థం లేని గొప్ప మహా నాయకుడు చత్రపతి శివాజీ. అని, సంపాదించుకున్న స్వరాజ్యాన్ని తన గురువైన సమర్థ రామదాసు చరనాల వద్ద తృణప్రాయంగా సమర్పించిన గొప్ప త్యాగమూర్తి శివాజీ అన్నారు. ప్రధానంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రతి ఏటా జరిపే ఆరు విశిష్ట పండుగలలో హిందూ సామ్రాజ్య దినోత్సవం కూడా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పారా ఒలింపిక్ పతక విజేత జాతీయ అవార్డు గ్రహీత వన్నెల అంజనా రెడ్డి మాట్లాడుతూ నేటి దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్న అనేకమంది నాయకులకు శివాజీయే ఆదర్శమని, మొన్న జరిగిన ఆపరేషన్ సింధూర్ వెనుక శివాజీ యుద్ధ రణ తంత్రమే దాగి ఉందన్నారు. ఈ ప్రోగ్రాం లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరినగర్ విభాగ్ సహా సంఘచాలకులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, జిల్లా సంఘచాలక్. సిఏ దుర్శెట్టి నిరంజనాచారి, నగర కార్యవాహ చామ మహేశ్వర్ మరియు ఇతర కార్యకర్తలు, నగర పుర ప్రముఖులు పాల్గొన్నారు.





## హుజూరాబాద్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**- స్వచ్ఛ నగర నిర్మాణానికి అడుగులు**

**హుజురాబాద్,జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** నివాసయోగ్యమైన, పర్యావరణ అనుకూల నగరంగా హుజూరాబాద్‌ను తీర్చిదిద్దే 100 రోజుల ప్రణాళికలో భాగంగా, మంగళవారం 19వ వార్డులోని పాతవాడ/పోచమ్మవాడలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో, రోడ్ల పక్కన పేరుకుపోయిన గడ్డి, చెత్తను తొలగించడంతో పాటు, మురుగు కాలువల్లో పేరుకుపోయిన మట్టిని వెలికి తీశారు. రోడ్లపై అడ్డంగా ఉన్న మొరం, ఇసుక కుప్పలను జేసీబీలతో తొలగించి, ఆ ప్రాంతాన్ని శుభ్రం చేశారు. ఈ పారిశుద్ధ్య డ్రైవ్‌లో మున్సిపల్ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్లు జి. సాంబరాజు, ఎన్. సుధాకర్, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ పి. వినయ్ తో పాటు పలువురు పురపాలక సిబ్బంది, వార్డు అధికారులు, శానిటరీ జవాన్లు పాల్గొన్నారు. హుజూరా బాద్‌ను స్వచ్ఛ నగరంగా మార్చే దిశగా ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం ఒక ముందడుగు అని అధికారులు తెలిపారు.

## కేంద్రం ఇచ్చేది దొడ్డు బియ్యం మాత్రమే!

**హనుమకొండ, జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వము ఇచ్చేది దొడ్డు బియ్యం మాత్రమే.... బిజెపి పాలిత రాష్ట్రాలలో సన్న బియ్యం పథకం ఎందుకు ప్రకటించడం లేదని ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ ఒక ప్రకటనలో ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలకు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని ప్రచారం చేయడం సర్వేనది కాదు..,ఇకనైనా అబద్దాలు ప్రసారం చేయడం మానుకోండి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి బిజెపి చేదోడు వాదోడుగా ఉండి కేంద్రం నుండి రాష్ట్రానికి రావలసిన నిధులను తెప్పించే దిశగా బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి సహకరించాలని గుర్తు చేస్తున్నాము ప్రభుత్వము ఏ పథకం ప్రారంభించిన ప్రజలకు ఉపయోగపడే విధంగానే చేస్తుంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 2 యూనిట్ల ఉచిత కరెంటు మహిళలకు వడ్డీ లేని రుణాలు కోటి మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం రైతులకు రుణమాఫీ రైతుబంధు వడ్లకు 500 రూపాయల బోనస్ ఒకే సంవత్సరంలోనే 5 4 ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగులకు పథకము ఉద్యోగ క్యాలెండర్ పేదలకు సన్న బియ్యం పథకం ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలం లేని వారికి కూడా స్థలం ఇచ్చి ఇన్ని రమ్మ ఇల్లు కట్టించేందుకు ప్రతిపాదనలు తయారు చేస్తున్నారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ కార్యక్రమాలు ఈ ప్రజా ప్రభుత్వం చేస్తున్నది రాబోయే 20 సంవత్సరాలకు కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.

# సహృదయ వృద్ధాశ్రమంలో ఘనంగా జాజుల శీనన్న జన్మదిన వేడుకలు

- బీసీల హక్కులకై నిరంతరం పోరాడే ఉద్యమ సూర్యుడు జాజుల శ్రీనివాస్ గౌడ్
- బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్





**హనుమకొండ, జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ లోని సహృదయ వృద్ధాశ్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం జాజుల శ్రీనన్న జన్మదిన వేడుకలను హన్మకొండలోని సహృదయ వృద్ధాశ్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ కేక్ కట్ చేసి, వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. నిరంతరం బీసీల హక్కుల సాధనకై పోరాడే ఉద్యమ సూర్యుడు, ఓట్లు మావే సీట్లు మావే ఢిల్లీ పీఠం మనదే అంటూ ఎప్పటికప్పుడు బహుజనులను రాజకీయంగా చైతన్య పరుస్తూ గత 3 దశాబ్దాలుగా బీసీ ఉద్యమాన్ని తన భుజాన వేసుకొని ముందుకు నడుస్తున్న మహనీయుడు, మరో జ్యోతిభా పూలే... జాజుల శ్రీనివాస్ గౌడ్ అని అన్నారు. ఎన్నో దశాబ్దాల బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళుతూ అగ్రవర్ణాల పార్టీల గుండెల్లో గుబులు పుట్టిస్తూ, బీసీ ఉద్యమాన్ని ఆకాశానికెత్తిన గొప్ప మహనీయుడు జాజుల శ్రీనన్న అని కొనియాడారు. ఆయన చేసిన ఉద్యమాల ఫలితంగానే అసెంబ్లీ ఎన్నికల ముందు జోడో యాత్రలో భాగంగా తెలంగాణలో పర్యటించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కులగణన చేపట్టి, బీసీల వాటా ఎంతో తేల్చి, బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లను కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారన్నారు. ఈ క్రమంలో జాజుల శ్రీనన్న బీసీ ప్రజానీకాన్ని సంఘటితం చేసి బీసీలకు న్యాయం చేసే పార్టీలకే ఓటు వేయాలని పిలుపునివ్వడంతో బీసీలంతా కాంగ్రెస్ వైపు మొగ్గుచూపి..కాంగ్రెస్ కు ఓటు వేయడంతో.. ఆ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీలో చట్టాన్ని చేసి కేంద్రానికి పంపిందని, ఆ రిజర్వేషన్లను వెంటనే అమలు చేసేందుకు భారత ప్రభుత్వం 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లను పొందుపరిచి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాజుల శ్రీనన్న నేతృత్వంలో ఢిల్లీలో చేపట్టిన బీసీల పోరుగర్జన సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ లోని బీసీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరై సంఘీభావం తెలపడంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దిగివచ్చి జనగణనలో కులగణన చేపడతామని హామీనిచ్చిందని గుర్తు చేశారు. జాజుల శ్రీనన్న పోరాట ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని, అలాగే ఇక అంతిమ పోరు జాజుల శ్రీనన్న గౌడ్ నేతృత్వంలో జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో రిజర్వేషన్లను సాధించడమేనని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమగాని యాదగిరి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ముఖ్య నేతలు పెరుమాండ్ల శంకర్, ఏరుకొండ పవన్, కోలా ప్రతాప్, తాళ్లపెల్లి రమేష్, కొడారి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గందరగోళ నిర్ణయాలతో విద్యార్థులను తిప్పలు పెడుతున్న గురుకులాల సెక్రటరీ

- గౌలిదొడ్డి అలుగునూరు విద్యార్థుల తరలింపును ఉపసంహరించుకోవాలి
- కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** గౌలిదొడ్డి అలుగునూరు గురుకుల కళాశాలలో ప్రధమ సం. చదువుతున్న విద్యార్థులకు 90 శాతానికి పైగా మార్కులు రాలేదనే సాకుతో వేరువేరు కాలేజీలకు తరలించాలనే గురుకులాల సెక్రటరీ ఆలుగు వర్శిని తికమక నిర్ణయాలు మానుకొని విద్యార్థులను యధావిధిగా కొనసాగించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాల సెక్రటరీ ఒక ఐ ఎ ఎస్ అధికారిగా ఉండి గురుకులాలలో తికమక నిర్ణయాలు చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకొని విద్యార్థుల మనోభావాలు దెబ్బతీయకుండా కాపాడాలన్నారు .ఇంటర్ మొదటి సంవత్సరం అక్కడే చదివిన విద్యార్థులకు 90 మార్కుల కంటే తక్కువ రావటం అంటే దాన్ని సవాల్ గా స్వీకరించి 100 శాతం మార్కులు సాధించడానికి విద్యార్థులను ప్రోత్సహించాలి గాని అక్కడ నుండి గెంటెయ్యడం ఏమిటని ప్రశ్నించారు. ఒక విద్యా సంవత్సరం ఒకచోట రెండో విద్యా సంవత్సరం మరోచోట చదవడం వల్ల విద్యార్థులు నానా రకాల ఇబ్బందులు ఎదుర్కొంటారని చెప్పారు అలుగు వర్షిని చేస్తున్న నిర్ణయాలు గురుకులాలను నిర్వీర్యం చేయడానికి గురుకులాల విద్యార్థుల మనోభావాలు దెబ్బతీయటానికి దోహదం చేస్తున్నాయన్నారు గురుకులాల విద్యార్థులు బాత్రూములు కడుక్కోవాలని తరగతి గదులు ఉడ్చుకోవాలని వంట చేయాలని గతంలో ఆమె చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం లేపాయన్నారు. 12 గురుకులాలను పూర్తిగా ఎత్తివేసి అక్కడ చదువుతున్న విద్యార్థులను వేరువేరు కళాశాలకు తరలించారని చెప్పారు అక్కడి విద్యార్థుల భవిష్యత్తును కూడా పాడు చేస్తుందన్నారు. ఈ నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం వేస్తుందన్నారు. సెక్రటరీగా స్థానంలో ఉన్న వ్యక్తి ఇలాంటి నిర్ణయాలు మానుకొని తక్షణమే విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల తోటి ఒక సమాలోచన సమావేశాన్ని నిర్వహించాలన్నారు తగిన అభిప్రాయాలు సూచనలు సలహాలు స్వీకరించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆయన కోరారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల సెక్రెటరీ నిర్ణయాలపై తక్షణమే సమీక్ష జరిపి ఆమెను గురుకులాల నుంచి తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు దళిత విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం చేసే ప్రక్రియ కొనసాగుతు ఒదన్నారు తక్షణమే తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని విద్యార్థులను యధావిధిగా అదే కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువులు కూడా పూర్తయ్యే విధంగా సహకరించాలన్నారు లేనిపక్షంలో విద్యార్థి సంఘాలతో కలిసి కేవీపీఎస్ ఆందోళన పోరాటాలకు సన్నద్ధమవుతుందని ఆయన హెచ్చరించారు.



# అంగరంగ వైభవంగా పదో తరగతి ప్రతిభావంతులకు నగదు పురస్కారాల పంపిణీ

**● ఇష్టపడి చదవండి లక్ష్యాన్ని సాధించండి.. ● ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సేవలు అభినందనీయం.. ● బంగారు భవిష్యత్తుకి ఇంటర్మీడియట్ అత్యంత కీలకకం. ● సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి.. ● చదువుతో పాటు అన్ని అంశాలపై అవగాహన పెంపొందించుకోండి.. ● ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఐపీఎస్ కి ఎంపికయ్యా.. ● సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్.. ● ప్రతిభకు పట్టాభిషేకం చేయడం నా పూర్వజన్మ సుకృతం.. ● పటాన్చెరు నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దడమే నా ధ్యేయం.. ● ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహిస్తున్నాం.. ● 450 మంది విద్యార్థులకు 9 లక్షల రూపాయల నగదు బహుమతి పంపిణీ.. ● తరలివచ్చిన.. విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు..**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యార్థి జీవితంలో లక్ష్యం అనేది అత్యంత కీలకమని.. ఇష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ లేదని..చదువు అనే ఆయుధం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాలులో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి వార్షిక ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కుమార్, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై పురస్కారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ క్రాంతి మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహిస్తూ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపిన వెంటనే సంతోషం వ్యక్తం చేసి.. కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందని తెలిపారు. తాను విద్యార్థి దశలోనే కలెక్టర్ కావాలన్న లక్ష్యం ఏర్పరచుకొని.. అందుకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకుని.. లక్ష్యాన్ని సాధించానని విద్యార్థులకు వివరించారు. లక్ష్య సాధనలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కోవడంతోపాటు.. నిరాశ నిస్పృహాలు సైతం ఎదురయ్యాయని తెలిపారు. ప్రతి విద్యార్థి జీవితంలో లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని.. అప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి సబ్జెక్టును ఇష్టపడి చదువుతూ.. బలమైన పునాది ఏర్పరచుకోవాలని కోరారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ అనేది అత్యంత కీలకమని.. దీని ఫలితాల ఆధారంగానే మనం ఏం సాధించాలనుకున్నామో స్పష్టత లభిస్తుందన్నారు. విద్యార్థి లక్ష్యసాధనలో ఉపాధ్యాయులు మెంటర్ పాత్ర పోషించాలని. తల్లిదండ్రులు ప్రతి అడుగులో తోడుగా నిలవాలని కోరారు. పటాన్చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి.. విద్యార్థుల సంక్షేమానికి స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి చేస్తున్న సేవలను ఆమె ప్రశంసించారు. ప్రధానంగా పదవ తరగతి పరీక్షల సమయంలో విద్యార్థులలో మానసిక ధైర్యం పెంపొందించేందుకు వ్యక్తిత్వ వికాస





నిపుణులచే మోటివేషనల్ తరగతులతో పాటు, పరీక్ష సామాగ్రి అందించడంతోపాటు ఫలితాలు వెలువడిన అనంతరం నగదు పురస్కారాలు పంపిణీ చేయడం ప్రశంసనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఇటీవల 30 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సమాజంలోని అన్ని అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. బీహార్ రాష్ట్రంలోని.నిరుపేద కుటుంబం నుండి వచ్చిన తాను ఐపీఎస్ సాధించాలన్న లక్ష్యంతో విద్యార్థి దశ నుండే ప్రణాళికాబద్ధంగా చదువుతూ లక్ష్యాన్ని సాధించానని తెలిపారు. కల కలగా మిగిలిపోకూడదని దాని సాధనకు నిరంతర కృషి అవసరమని తెలిపారు. పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ మినీ ఇండియా గా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో అత్యధిక శాతం నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్న లక్ష్యంతో.. గత దశాబ్ద కాలంగా ప్రతి ఏటా పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులచే మోటివేషనల్ తరగతులు నిర్వహించడంతోపాటు పరీక్షల సమయంలో పరీక్ష సామాగ్రిని అందిస్తూ వారికి తోడుగా నిలుస్తున్నామని తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన. విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలకు చెందిన 450 మంది విద్యార్థులకు మొదటి బహుమతి 3 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి రెండు వేల రూపాయలు, తృతీయ బహుమతి ఒక వెయ్యి రూపాయల చొప్పున తొమ్మిది లక్షల రూపాయల నగదు పురస్కారాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులోనూ. విద్యార్థులకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.నిరుపేద కుటుంబాల నుండి వచ్చిన వ్యక్తులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి నేడు కలెక్టర్లుగా, ఐపీఎస్ అధికారులుగా ఉద్యోగాలు సంపాదించి ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని తెలిపారు. నేటి తరం యువత పెడదారి పట్టకుండా జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని అభిలాషించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీనివాస్ వివిధ అంశాలపై విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.నియోజకవర్గంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధి కారులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం తయారు చేయాలి:జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**కరీంనగర్ జిల్లా,జూన్10(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని తయారు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వంట చేసే సిబ్బందికి సూచించారు.జిల్లాలోని అన్ని కేజీబీవీలు, బాలికల రెసిడెన్షియల్ హాస్టళ్లలో వంట చేసే 90 మంది సిబ్బందికి రామడుగు మండలం వెదిర గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై సిబ్బంది వంట చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. శిక్షణలో భాగంగా వంట సిబ్బంది తయారుచేసిన భోజనాన్ని రుచి చూశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంట సిబ్బంది వ్యక్తిగతంగా పరిశుభ్రత పాటిస్తూ వంటగది పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వంట చేసేందుకు పరిశుభ్రమైన నీరు వాడాలని, నాణ్యతతో కూడిన భోజనం తయారు చేయాలని అన్నారు. డైట్ మెనూలో పేర్కొన్న విధంగా వివిధ రకాల పిండి వంటలు, పలహారం వంటివి రుచి కరంగా చేయాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న ప్రకారం వంట చేయాలని సూచించారు. కేజీబీవీలలో స్థలం ఉన్నందున వంటకు ఉపయోగకరమైన కరివేపా వంటి మొక్కలు నాటాలని, స్వీట్ పొటాటో వంటి పాదులు వేయాలని, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు.తహసిల్దార్ రాజేశ్వరి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, కేజీబీవీ ప్రిన్సిపాల్ కవిత పాల్గొన్నారు.

## ‘సాక్షి’ కార్యాయాలపై దాడి అప్రజాస్వామికం...

**● ఏపీ ప్రభుత్వం తీరు మార్చుకోవాలి ● టీయూడబ్ల్యూజే ఐజేయూ హెచ్చరిక ● కొమ్మినేని అరెస్టు గర్హనీయం.**



**కరీంనగర్,జూన్10(పీసీడబ్ల్యూ న్యూస్):** ఏపీలో సాక్షి దినపత్రిక, టీవీ చానళ్ల కార్యాలయాలపై టీడీపీ ప్రభుత్వం కక్షపూరిత చర్యలు అప్రజాస్వామికమని, మీడియా స్వేచ్ఛను హరించడం రాజ్యాంగ విరుద్ధమని టీయుడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్,కొయ్యడ చంద్రశేఖర్, సాక్షి దినపత్రిక ఉమ్మడి జిల్లా బ్యూరో ఇన్‌చార్జ్ భాషబోయిన అనిల్‌కుమార్‌లు అన్నారు. మంగళవారం పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో ఏపీలో సాక్షి కార్యాలయాలపై దాడులు, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టును నిరసిస్తూ.. కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీలో ప్రభుత్వం మీడియాపై కక్ష సాధింపులను తీవ్రంగా ఖండించారు. ఇటీవల ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి మీద కేసులు బనాయించడం, తాజాగా కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్టు చేయడం, సాక్షి కార్యాలయాలపై దాడులకు పాల్పడటం భావప్రకటన స్వేచ్ఛకు విఘాతం కలిగించే విధంగా ఉందని మండిపడ్డారు. ఏపీ పోలీసులు పరిధి దాటి వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వాలు చెప్పిన విధంగా కాకుండా రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాల్సిన పోలీసులు అతిథిగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు.రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలకు తిలోదకాలు ఇచ్చేలా ఉన్న ఏపీ ప్రభుత్వ చర్యలను దేశవ్యాప్తంగా మీడియా ప్రతినిధులు తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. ఏపీ సర్కారు పత్రికా కార్యాలయాలపై, మీడియా ప్రతినిధు లపై దాడులు ఇలా కొనసాగిస్తే అదే స్థాయిలో నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో టీయూడబ్లుజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, రాష్ట్ర మెడికల్ కమిటీ సభ్యులు బల్మూరి విజయసింహారావు, మహేంద్ర చారి రాష్ట్ర దాడుల కమిటీ సభ్యులు ఈద మధుకర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఏలేటి శైలేందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ నర్సింగం జక్కుల సుమ బి సతీష్ జీఎస్ ఆనంద్‌తో పాటు సీనియర్ జర్నలిస్టులు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సైకిల్ పై వెళ్తున్న వ్యక్తిని ఢీ కొన్న బైక్.... వ్యక్తికి గాయాలు

**బయ్యారం,జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని ఆలిగేరు బ్రిడ్జి సమీపంలో సైకిల్ పై కట్టెలు వేసుకొని లక్ష్మయ్య అనే వ్యక్తి వెళుతుండగా మహబూబాబాద్ నుండి పల్సర్ బైక్ వాహన దారుడు వెనుక నుండి అదుపు తప్పి సైకిల్ ను ఢీ కొనడంతో సైకిల్ నడుపుతున్న వ్యక్తి తీవ్ర గాయాలు అయ్యాయి. టు వీలర్ నడుపుతున్న అతనికి కూడా స్వల్ప గాయాలయినట్లు తెలిపారు. తీవ్రగాయాలతో విషమ పరిస్థితిలో ఉన్న లక్ష్మయ్యను వైద్యం కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



## మేము సైతం “నీలం” కోసం..

**● ఆరు జిల్లాల నుంచి భారీగా తరలిన అభిమానులు. ● చిట్కుల్ క్యాంపు కార్యాలయంలో నీలం తో తెలంగాణ ఎన్ఎంఆర్ యువసేన ప్రతినిధుల ఆత్మీయ పరిచయ సమావేశం.. ● సోషల్ మీడియా వారియర్స్ కు తన సంపూర్ణ సహకారం ఉంటుంది.**







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** బహుజనుల కోసం మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని అలాంటి నాయకుడి బాటలోనే మేము సైతం పయనిస్తు ఆయన చేస్తున్న సేవ కార్యక్రమాలను,కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రతి గ్రామానికి చేరవేస్తామని ఎన్.ఎం.ఆర్ యువసేన సోషల్ మీడియా ప్రతినిధులు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆరు జిల్లాలు మహబూబ్ నగర్,కరీంనగర్,రాజన్న సిరిసిల్ల,రంగారెడ్డి, మెదక్,జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు చెందిన నీలం మధు సోషల్ మీడియా ప్రతినిధులు, అభిమానులు చిట్కుల్ లోని ఆయన క్యాంపు కార్యాలయానికి తరలివచ్చి నీలంతో ఆత్మీయంగా సమావేశం అయ్యారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా న్యాయం చేయాలని గొంతెత్తి ముందు నిలిచిన నీలం మధు సేవలను విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. నీలంకు, కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా సోషల్ మీడియా లో ప్రచారం చేయడంతో పాటు ఆయన బహుజనుల అభ్యున్నతి కోసం చేస్తున్న సేవలను ప్రజా క్షేత్రంలో తీసుకుని వెళ్లేలా కృషి చేస్తామని తెలిపారు. అందుకోసం ప్రతి జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీలను వేస్తూ ఎన్ ఎం ఆర్ యువసేన ను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నీలం మాట్లాడుతూ ఎన్ ఎం ఆర్ యువసేన తరపున ప్రజలకు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూనే బహుజనుల ఐక్యత కు కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఆ తర్వాత ఆరు జిల్లాలకు సంబంధించిన సోషల్ మీడియా ప్రతినిధులను నీలం అభినందించి వారికి సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల – బోయిని దేవరాజ్, కరీంనగర్– మహేందర్, రంగారెడ్డి డి –శ్రీధర్ వర్మ, భూపాలపల్లి–జోడు ప్రదీప్,మెదక్ – శేఖర్,మహబూబునగర్ – మేకల శివ,చోక్కల రాములు,గొడుగు శ్రీనివాస్, మహేష్, శేఖర్, రంజిత్, శివ,భిక్షపతి,ఆరు జిల్లాలకు చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు , సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ పేరిట సాగిస్తున్న హత్యాకాండను వెంటనే ఆపాలి

**● మోడీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి, మావోయిస్టు పార్టీతో బేషరతుగా శాంతి చర్చలు జరపాలి. ● సూర్యాపేటలో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన, రాస్తారోకో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి... ● నిరసన కారులను అడ్డుకున్న పోలీసులు, పోలీసులకు వామపక్ష నేతలకు తీవ్ర వాగ్వాదం, వామపక్ష నేతలను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలింపు, విడుదల**

**సూర్యాపేట, జూన్ 10 (పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఆపరేషన్ కగార్ పేరట సాగిస్తున్న హత్యాకాండను వెంటనే ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు వి. కోటేశ్వరరావు అన్నారు. సోమవారం వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని, మావోయిస్టు పార్టీతో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ నుండి కొత్త బస్టాండ్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న రాస్తారోకోను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు వామపక్ష పార్టీల నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. రాస్తారోకో చేస్తున్న వామపక్ష నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్




కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల వరుస కాల్పుల మూలంగా చత్తీస్‌ఘడ్‌లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో సహా 27మందిని ఎన్‌కౌంటర్ చేశారని, ఆది మరవక ముందే మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు సుధాకర్ ను దారణంగా కాల్చి చంపారని అన్నారు. ఈ ఘటనను వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తుందన్నారు. చర్చలకు తాము సిద్ధమేనని మావోయిస్టులు పదేపదే చేసిన విజ్ఞప్తులను కేంద్ర ప్రభుత్వం, చత్తీస్‌ఘడ్ రాష్ట్ర ప్రభుత్వాలు పెడచెవినపెట్టి అమానవీయంగా మావోయిస్టులనుతుడి పెట్టేవిధానాన్నిఅనుసరిస్తున్నాయని విమర్శించారు. పైగా ప్రధాని, హోంమంత్రి ప్రకటనలు ఎన్‌కౌంటర్‌పై హర్షం వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. అనేక రాజకీయ పార్టీలు, సంఘాలు, సంస్థలు మావోయిస్టులతో చర్చలు జరిపే విషయాన్ని పరిశీలించాలని పలు విజ్ఞప్తులు చేశాయన్నారు. మావోయిస్టు రాజకీయలతో



భిన్నాభిప్రాయం ఉన్నప్పటికీ వారితో వెంటనే చర్చలు జరపాలని, పారామిలటరీ దాడులను ఆపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వరుసగా జరుగుతున్న ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు సెట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని కోరారు. మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలన్నారు. అటవీ సంపద, ఖనిజాలు, వనరులు, భూమిని అంబానీ, ఆదాని వంటి కార్పోరేట్ సంస్థల అధిపతులకు అప్పగించడం కోసమే ఆపరేషన్ చేపట్టిందని విమర్శించారు. శాంతి భద్రతల సమస్యగా సృష్టించి బూటకపు ఎన్కౌంటర్ లు చేస్తున్నారని అన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృత సమస్యగా పరిగణించి చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు. శాంతి భద్రతల సమస్యగా చూడడం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు ప్రజలంతా ఉద్యమించాలని అన్నారు. మావోయిస్టులపై దాడుల పేరుతో ఆదివాసులను చంపుతున్నారని విమర్శించారు. డ్రోన్ కెమెరాలతో వెతికి మరి చంపడం సమంజసం కాదన్నారు. రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును కాల కాల రాయడంలోనే భాగంగా బూటకపు ఎన్కౌంటర్ లు చేస్తుందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు చేపట్టాలని కోరారు. అంతకుముందు అరెస్టు చేసిన నాయకులను వ్యక్తిగత పూచి కత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు, కోట గోపి, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు, పోటు లక్ష్మయ్య,బొడ్డు శంకర్, పోలే బోయిన కిరణ్, దేశోజు మధు, దాసరి శ్రీను, నల్లగొండ నాగయ్య, సామ నర్సిరెడ్డి, బొల్లె వెంకన్న,ఉదయగిరి,ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకులు గుంజలూరి కోటయ్య, బహుజన మహాసభ రాష్ట్ర నాయకులు నారబోయిన వెంకట్ యాదవ్, రైతాంగ సమితి జిల్లా నాయకులు నల్లెడ మాధవరెడ్డి, సామాజిక అధ్యయన వేదిక అధ్యక్షులు ఎల్ భద్రయ్య, సిపిఎం జిల్లా నాయకులు మేకన బోయిన శేఖర్, వీరబోయిన రవి, జె నరసింహారావు, కొప్పుల రజిత, వల్లపు దాసు సాయికుమార్, ఎల్గూరి గోవింద్, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, పందిరి సత్యనారాయణ రెడ్డి, మండల్ రెడ్డి వెంకట్ రెడ్డి, పిండిగా నాగమణి, మడ్డి అంజిబాబు, రణపంగా కృష్ణ, నల్ల మేకల అంజయ్య, అర్వపల్లి లింగయ్య, కామల్ల లింగయ్య, నారాయణ వీరారెడ్డి గుండాల పుల్లయ్య, గుంజ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు - మన బడి కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలి

**● ప్రభుత్వ పాఠశాలలో అత్యున్నత ప్రమాణాలతో విద్యా బోధనలు ● ఎడ్యుకేషన్, హెల్త్ న్యూట్రిషన్, సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి ● జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్ జిల్లా, జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** మంగళవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి అధ్యక్షతన విద్యాశాఖ పై సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,తో కలిసి హాజరయ్యారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎడ్యుకేషన్, హెల్త్, సానిటేషన్, న్యూట్రిషన్ లపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనలు, ఆరోగ్యం న్యూట్రిషన్ అందించాలనీ, సూచించినందున, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా బోధనలు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో తరగతులు సబ్జెక్టుల వారిగా నిర్వహించడం జరుగుతుందని స్వచ్ఛమైన ఆహారం అందించడం జరుగుతుందన్నారు,ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను క్షేత్రస్థాయిలో తల్లిదండ్రులకు పిల్లలకు తెలియపరచి 100% ప్రభుత్వ పాఠశాలలో చేరి విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని



ఆదేశించారు,పాఠశాలలు వేసవి సెలవుల అనంతరం పునర్ ప్రారంభం అవుతున్న సందర్భంగా ఒక పండగ వాతావరణం లో పాఠశాలలు ప్రారంభించాలని పరిసరాలను పరిశుభ్రంగా సానిటేషన్ చేయాలన్నారు, వేసవి సెలవులు ప్రధానోపాధ్యాయులకు సబ్జెక్టు టీచర్లకు ఫిజికల్ డైరెక్టర్లకు ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి పిల్లలకు మంచి విద్య బోధనలు అందించేందుకు ఉపాధ్యాయులను తీర్చిదిద్దడం జరిగిందన్నారు, రాష్ట్రంలోనే జిల్లా విద్యాశాఖ మొదటి స్థానంలో నిలిచినందున అందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరూ వచ్చే ఏడాదిలలో అదేవిధంగా ముందస్తు ప్రణాళికలతో సాగాలని అన్నారు,ఈ సమీక్షలో మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులపై అనేక ముఖ్యమైన అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు,**బడి బాట ప్రగతిపై నివేదిక:**



రోజువారీ అడ్మిషన్ డేటా, పాఠశాలవారీగా విద్యార్థుల నమోదు ఆదేశించారు.ఆంగన్‌వాడీ నుండి విద్యార్థుల నమోదు: కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఆంగన్‌వాడీల నుండి విద్యార్థులందరినీ మన ప్రాథమిక పాఠశాలలో జాయిన్ చేయాలని ఆదేశించారు.**జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలలు:** మండలాల్లోని జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్న పాఠశాలల వివరాలు, ఇప్పటికే ప్రారంభించినవి, త్వరలో ప్రారంభించబోయేవి గురించి ఏ రకమైన ప్రణాళికల ద్వారా ఆ పాఠశాలలను పున ప్రారంభించాలని కోరారు, **ఇంటర్మీడియట్ అడ్మిషన్ వివరాలు:** పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఇంటర్ కాలేజీలలో అడ్మిషన్ వివరాలు, ఇంకా నమోదు కాని విద్యార్థుల వివరాలను ఇంటర్మీడియట్ విద్యాశాఖ వారికి అందజేసి అందరు విద్యార్థులు ప్రభుత్వం జూనియర్ కళాశాలలో జాయిన్ అయ్యేవిధంగా ప్రోత్సహించాలని ఆదేశించారు. **గ్రాండ్ పేటీఎం, పాఠశాల పరిశుభ్రత:** జూన్ 12న నిర్వహించబోయే గ్రాండ్ పేటీఎం యొక్క యాక్షన్ ప్లాన్, పాఠశాలలు శానిటేషన్ వాటర్ ఫెసిలిటీ సివిల్ వర్క్స్ ఎలక్ట్రిఫికేషన్ అన్ని తరగతుల పరిశుభ్రం చేయాలన్నారు,విద్యార్థుల నమోదు పెంపు, నాణ్యత గల విద్యాప్రభుత్వ పాఠశాలలో ఉచిత మధ్యాహ్న భోజన పథకం, టెక్స్ట్ పుస్తకాలు, లతో పాటు నాణ్యమైన గుణాత్మక విద్యాబోధన జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం కలిగేలా పాఠశాలలన్నిటిని మన వసతులను సౌకర్యాలను తల్లిదండ్రులకు చూపించాలని అవగాహన కల్పించారని,ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో ఉచిత మధ్యాహ్న భోజన పథకం, టెక్స్ట్ పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫార్మ్ లతో పాటు నాణ్యమైన గుణాత్మక విద్యాబోధన జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించారు . మండల విద్యాధికారులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు, మహంకాళి బుచ్చయ్య, డి సి బి సెక్రటరీ బాలాజీ, డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ అప్పారావు, కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్, ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణచందర్, ఏసీ సంతోష్, డి సి బి అసిస్టెంట్ సెక్రటరీ సతీష్ , ముజాహిద్, పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు మంత్రి పదవులను కేటాయించడంలో విస్మరించినందుకు ఆగ్రహం వ్యక్తం చేసిన ముస్లిం ఐక్య వేదిక

**పెద్దపల్లి,జూన్10(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈరోజు ముస్లిం సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్క్లబ్లో ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు ప్రకటించిన టువంటి మంత్రి పదవులలో 13.5% జనాభా ఉన్నటువంటి ముస్లిం సామాజిక వర్గానికి ఒక్క మంత్రి పదవి కూడా ప్రకటించలేదు. ఇవే కాకుండా అసెంబ్లీ ఎన్నికల సమయాన ముస్లిం డెకరేషన్లు ప్రకటించినటువంటి వాగ్దానాలలో ఏ ఒక్కటి కూడా పూర్తి చేయలేదు. ఎన్నికల సమయాన ముస్లిం ప్రజలందరూ ఒక్కతాటిపైకి వచ్చి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించడం జరిగింది.కానీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత మంత్రి పదవులను కేటాయించడంలో ముస్లిం సమాజాన్ని విస్మరిస్తుందని కలలో కూడా ఊహించలేదు. కాబట్టి మున్సిపల్ ఎన్నికలకు ముందు ముస్లిం సమాజానికి కూడా మంత్రి పదవులను కేటాయించి జరిగిన తప్పిదాన్ని సరి చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము లేనియెడల ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించి ఎలా అయితే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించామో కాంగ్రెస్ను గద్దె నుండి దించడానికి కూడా ఒకే తాటిపై వచ్చి ఓటును ఉపయోగిస్తామని తెలియజేస్తున్నాము.ఈ ప్రెస్ కాన్ఫరెన్స్లో ముస్లిం సంఘాల ఐక్యవేదిక సభ్యులు మోయిద్, జహహిద్, తబ్రేస్ రహీం, హాదిగారు, రఫీఖుల్లా ఖాన్, షాకీర్, మునీర్, అఖిల్, ఇలియాస్, రహీం, తాజోద్దీన్,యాఖూబ్, మలిక్, జమీరుద్దీన్, జీశాన్ ఆదిల్, సయీద్, షకీల్ మరియు జునేద్ పాల్గొన్నారు.



# వృత్తి హక్కులు నాయి బ్రాహ్మణులకే కేటాయించాలి

**● ప్రత్యేక జీవో జారీ చేయాలి**

**● మంత్రి పొన్నం ప్రభాకర్‌కు నాయి బ్రాహ్మణుల సంఘం వినతి**



**ఖమ్మం, జూన్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** అనాదిగా నాయి బ్రాహ్మణులు(మంగలి) కులవృత్తినే నమ్ముకుని సమాజానికి మేలుకరంగా పనిచేస్తూ కుటుంబ పోషణతో జీవనం కొనసాగిస్తున్నామని, కొన్ని కార్పొరేట్ శక్తులు మా కులవృత్తులను కొల్లగొట్టి మా జీవనోపాధిని దెబ్బతీయాలని చూస్తున్నాయని, నాయి బ్రాహ్మణ కులవృత్తి(మంగలి) నాయి బ్రాహ్మణులకే చెందునట్లుగా ప్రత్యేకమైన జీవో జారీచేసి న్యాయం చేయాలని ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం బీసీ సంక్షేమశాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణులు (మంగలి) తరతరులుగా కులవృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్నామన్నారు. దేవాలయంలో దేవుడి మేల్కొలుపు, సన్నాయి మేళముతో, పెళ్లి శుభకార్యాల్లో మైలపోలు, పుట్టువెంట్రుకలు, కర్మలు, కేశఖండన ఇలా ప్రతి ఒక్కరికి శుద్ధి, శుభ్రదతతో హెయిర్ కటింగ్, షేవింగ్స్ తో అందంగా తయారు చేస్తున్నామన్నారు. ఈ జీవన ప్రయాణంలో ఎన్ని కష్టాలు, అవమానాలొచ్చిన అదేవృత్తిని నమ్ముకొని, కొన్ని వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నామన్నారు. పిల్లల చదువులు, కుటుంబ పోషణ కష్టమౌతున్న ఈ తరుణంలో ప్రభుత్వాలు కులవృత్తులు కాపాడుతాం అంటూనే మరో వైపు ఇతర కులస్తులకు మా మంగళ కులవృత్తి ఐనా సెలూన్ షాప్స్ పెట్టుకొనుటకు ట్రేడ్ లైసెన్స్ ఇవ్వడం వలన పెద్ద షాపులు ఏర్పాటు చేసి మా జీవనోపాధిని కొల్లగొడుతున్నారు. వెంటనే కార్పొరేట్ షాప్స్ తొలగించి మాకు న్యాయం చేయాలన్నారు. నాయి బ్రాహ్మణులు పెట్టుబడులు పెట్టుకోలేక చాలా దుర్భరమైన జీవితం కొనసాగిస్తున్నారన్నారు. షాపుల కిరాయిలు కట్టుకోలేక, కుటుంబ పోషణ చేయలేక మాకు చావే శరణ్యం అనే స్థితి లో ఉన్నామన్నారు. ప్రభుత్వాలు, అధికారులు, చదువుకున్న విద్యావంతులు, మేధావులు సకల జనులకు మా మంగళ కులవృత్తితో మీకు సేవ చేస్తూ జీవిస్తున్నాం. మా కులవృత్తిని మాకే చెందే విదంగా పేటెంట్ హక్కు కల్పించి వేల కుటుంబాలను కాపాడాలని కోరారు. నాయి బ్రాహ్మణలు వృత్తి హక్కులు కలిగే విధంగా జీఓ జారీ చేయాలని, కార్పొరేట్ సెలూన్ షాప్స్ తొలిగించాలని, షెడ్యూలు కులాల జాబితాలో చేర్చాలని, ఖమ్మంలో నాయి బ్రాహ్మణ ఆత్మ గౌరవ భవనం కొరకు స్థలం కేటాయించాలని నగర అధ్యక్షులు యలమందల జగదీష్ కోరారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ, సభ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా డీసీసీ చీఫ్ పుట్టినరోజు వేడుకలు..

## నగరంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు...

**కరీంనగర్ జిల్లా, జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కటింగ్ చేయడంతో పాటు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అనాధలు వికలాంగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ లాంటి పలు సమాజ సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఎస్సీ సెల్ నాయకులు అస్తపురం రమేష్ ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ వద్ద కేక్ కటింగ్ చేయడం జరిగింది.జిల్లా కాంగ్రెస్ ఎస్టి సెల్ ఆధ్వర్యంలో చింతకుంట శాంతినగర్ స్టేజి వద్ద కేక్ కటింగ్ చేయడం జరిగింది.జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు వెన్నం రజిత రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ రోడ్డులోని వెంకటేశ్వర టెంపుల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, ఆల్ఫోర్స్ సంస్థల చైర్మన్ ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డితో పాటు పలువురు నేతలు హాజరైనారు.జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్న రాజ మల్లయ్యతో పాటు పలువురు నాయకులు హాజరై కేక్ కటింగ్ చేయడం జరిగింది.నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలబద్రి శంకర్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రిలో పండ్లపంపిణీ చేసిం కేక్ కటింగ్ చేయడం జరిగింది.ఎస్.సి.సెల్ కాంగ్రెస్ నేత తంగేళ్ల కిరణ్ ఆధ్వర్యంలో స్థానిక మాతా శిశు ఆసుపత్రిలో కేక్ కటింగ్ చేసి, గర్భిణీ మహిళలకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది.జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ జీడి రమేష్ ఆధ్వర్యంలో కారా?నా గడ్డ వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ ఎస్.సి.సెల్ అధ్యక్షులు కోర్వి అరుణ్ కుమార్ హాజరై కేక్ కటింగ్ చేసి వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది.డిసిసి మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి తాజ్, మైనారిటీ నాయకులు లయీక్ ఆధ్వర్యంలో కరీముల్లాషా దర్గాలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించడంతో పాటు కేక్ కటింగ్ చేయడం జరిగింది.ఇందిరా చౌక్ వద్ద నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ స్వయంగా కట్ చేయడం జరిగింది.కరీంనగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల కృపా సాగర్ ఆధ్వర్యంలో పద్మనగర్ డిసిసి కార్యాలయం ముందు గల భవిత అనాధ ఆశ్రమంలో కేక్ కటింగ్ పండ్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సత్తు మల్లేశం, వెన్న రాజమల్లయ్య, కొరివి అరుణ్ కుమార్, మాట్లాడుతూ.. మానకొండూరు నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదం అభిమానంతో ఎమ్మెల్యేగా గెలుపొందిన కవ్వంపల్లి సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పార్టీ శ్రేణులను ఆదరిస్తూ



ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తూ ఈ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పెద్దదుక్కుగా నిలవడం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం బలోపేతం కోసం కృషి చేయడం జరిగిందని, సత్యనారాయణ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంటూ అటు ప్రజలకు ఇటు కాంగ్రెస్ పార్టీకి సేవలందించడంతోపాటు మరెన్నో అత్యుత్తమ పదవులు చేపట్టాలని నిండు మనసుతో కోరుకుంటున్నామని అన్నారు.మానకొండూరు నుండి పద్మనగర్ ఇందిరా గార్డెన్స్ వరకు నియోజకవర్గ కార్యకర్తలతో ర్యాలీగా వచ్చిన డీసీసీ చీఫ్ కవ్వంపల్లి సత్యనారాయణ ఇందిరా గార్డెన్స్ లో జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ ను పార్టీ శ్రేణుల సమక్షంలో కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు, తన పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన వారికి, కార్యక్రమాలు చేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేసినారు.ఈ కార్యక్రమాలలో నాయకులు ఎండి



తాజ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, వెన్న రాజ మల్లయ్య, మడుపు మోహన్, నిహాల్, బొబ్బిలి విక్టర్, ఖాజా ఖాన్, అబ్దుల్ రెహమాన్, ములకల ప్రవీణ్, గంగుల దిలీప్, నెల్లి నరేష్, మామిడి సత్యనారాయణ పెద్ది, పెద్దిగారి తిరుపతి, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, కామ్రెడ్డి రాంరెడ్డి, కర్ర రాజశేఖర్, చింతల కిషన్, మాదాసు శ్రీనివాస్,జొన్నల రమేష్, మూల జైపాల్, గాలి అనిల్ కుమార్,దన్ను సింగ్ ,కుర్ర పోచయ్య, హస్త పురం రమేష్, ఈశ్వరి, ములకల కవిత, హస్తపురం తిరుమల, హసీనా, సముద్రాల అజయ్, యోనా, శ్రీరాముల రమేష్,పహాద్, తోట అంజయ్య, అమేర్, యనమల మంజుల, షబానా, ఇమామ్, జ్యోతి రెడ్డి, కలీం, సుదర్శన్, బషీరుద్దీన్, హనీఫ్,ఇమ్రాన్, సమద్ నవాబ్, హసీనా, మాసూమ్,దుబ్బ నీరజ, బండి శరణ్య,అక్బర్ ఖాన్, కే కరుణాకర్ రెడ్డి,ఊరడి లత,తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి నిలువెత్తు నిదర్శనం అయిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డికి తగిన పదవి ఇవ్వాలి

**- టి-పిసిసి మాజీ కార్యదర్శి సయ్యద్ రజాలి**



**హనుమకొండ, జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కి ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ కి కెసి వేణుగోపాల్ కి తెలంగాణ రాష్ట్ర టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి నమస్కరించి ఒక సామాన్య కాంగ్రెస్ కార్యకర్తగా రాయునది ఏమనగా 10 సంవత్సరాలు యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా 11 సంవత్సరాలుగా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ కోసం తన జీవితాన్ని తన సొంత కుటుంబాన్ని కూడా వదిలేసి కాంగ్రెస్ జెండాను భుజానమోసిన ఎన్ని కేసులు పెట్టిన పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా ఎన్నో అవకాశాలు అధికార పార్టీ నుంచి వచ్చిన అన్నిటిని వదులుకొని నమ్ముకున్న కాంగ్రెస్ జెండాను భుజాన మోస్తూ నమ్ముకున్న తన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ మూడు దఫాలుగా కాంగ్రెస్ పార్టీ టికెట్ వచ్చినట్టు వచ్చి భంగపడ్డ కూడా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్న ఎవరికి టికిటు వచ్చినా కూడా నికార్సేన కాంగ్రెస్ కార్యకర్తల బాధ్యతలు తీసుకొని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చెప్పిన పని చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలు ఉండగా పది స్థానాలు వరంగల్ జిల్లా నుంచి 10 సీట్లు గెలిపించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడైన నాయిని రాజేందర్ రెడ్డి కి కాంగ్రెస్ అధిష్టానం తనకు తగ్గట్టుగా పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరుచున్నాము.. దయచేసి ఇవ్వమని అధిష్టాన్ని నేను కోరుతున్నాను.. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ నాయకులను గుర్తించండి ఇంత పెద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులకే ఇంత అన్యాయం జరిగితే సామాన్య కాంగ్రెస్ కార్యకర్తకు మీరు ఏం న్యాయం చేస్తారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి 15 నెలలు అయినా కింద స్థాయి నాయకులను పట్టించుకోవడం లేదు మీరు అభివృద్ధి చూస్తున్నారు కానీ కింద స్థాయి నాయకుడు సంతోషంగా లేడు మీరు సరైన న్యాయం చేయకపోతే పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ కి కార్యకర్తలు ఎలా జవాబు చెప్పారు అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు జవాబు ఇస్తారని టిపిసిసి మాజీ కార్యదర్శి సయ్యద్ రజాలి అని అన్నారు.

## ఖమ్మం సమస్య సమస్య లాగే ఉంది . రాష్ట్రంలో బీసీ ఎమ్మెల్యే లేని ఓకే ఒక్క జిల్లా ఖమ్మం: తీన్మార్ మల్లన్న



**ఖమ్మం,జూన్ 10 (పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** పొడకండి రాంబాబు అధ్యక్షతన ఎంబి గార్డెన్లో పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ బహుజన రాజ్యాధికార సదస్సు నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఖమ్మం భౌతిక పరిస్థితి ఈ ప్రపంచంలో ఎక్కడా లేదని అన్నారు . 60 శాతం గా ఉన్న బీసీలకు నేటి వరకు కూడా శాసనసభకు రాజ్యసభకు వెళ్లకపోవడం అనేది బాధాకరమని . ఇక్కడ ఉన్న అన్ని రాజకీయ పార్టీలు కమ్మరెడ్లు పార్టీలో కావటం వల్ల ఇంత నష్టం జరిగింది అని అన్నారు .. అందుకే బహుజన రాజకీయ ఉద్యమం ఖమ్మం నుంచే ప్రారంభం ఇస్తామని ... 2018 ఎన్నికల్లో ఖమ్మం జిల్లా నుండి ఎమ్మెల్యే , ఎంపీగా గెలిపించుకొని తీరుతామని సవాలు విసిరారు . జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ ఆది నుండి నేటి వరకు బీసీల రాజ్యంలోనే ప్రజల బతుకులు మారాయని కానీ అగ్రకుల రాజ్యంలో దళిత బహుజన జాతులు ఆత్మగౌరవం లేకుండా బతకాల్సిన పరిస్థితి వచ్చింది అని అన్నారు . అన్ని సమస్యలకు పరిష్కారం బహుజన రాజ్యమే అని చెప్పారు . ఖమ్మం ప్రజలు చైతన్యవం తమైన ప్రజలని బహుజన రాజ్య ఉద్యమం ఇక్కడి నుంచే ప్రారంభం కావాలి అని చెప్పారు . ఈ కార్యక్రమంలో బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు డి రాజారామ్ యాదవ్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ , బీసీ టు స్టేట్ ప్రజెంట్ సుంకర శ్రీను , బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఒట్టే జానయ్య యాదవ్ , ఉద్యమకారుల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య , బీసీ జేఏసీ నాయకులు పాల్వంచ రామారావు , మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు ఆకుల గాంధీ , ముదిరాజ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు లింగన్న బోయిన లక్ష్మణ్ , ఎల్ హెచ్ బి ఎస్ నాయకులు భద్ర నాయక్ , పెళ్లూరి విజయ్ కుమార్ , పి ఆర్ దేవి , టీవీ రాజు , పల్లెపు సోమరాజులు పాల్గొన్నారు .

## చిలుకోయాలపాడు గ్రామంలో భూభారతి రెవిన్యూ సదస్సులో పాల్గొన్న సీరోల్ తాహాసిల్దార్ పున్నం చందర్






**మహబూబాబాద్, జూన్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** సిరోల్ మండలం చిలుకోయాలపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి చంద్రయ్య ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి సిరోల్ మండల తహసిల్దార్ పున్నం చంద్రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి ఒక్క రైతులు యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి యొక్క తమ అభ్యంతరాలను అప్లికేషన్ రూపంలో ఇవ్వాలని కోరారు. గ్రామంలో సుమారు 120 అప్లికేషన్ ఫామ్ లో వచ్చాయని త్వరలోనే ఆ అభ్యంతరలను పరిష్కారీస్తామని ఆయన అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సిరోల్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బుడిగేం లక్ష్మీనారాయణ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊడుగుల వెంకన్న, రెవిన్యూ సిబ్బంది , గ్రామ పాల్గొన్నారు.అనంతరం ఆయన చిలుకోయాలపాడు మరియు మన్నెగూడెం గ్రామాలలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈనెల 13న టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ



**వరంగల్,జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** ఫెడరేషన్ ప్రతినిధి బృందం సమక్షంలో పోస్టర్ ఆవిష్కరించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఈనెల 13న బాలసంద్రంలోని వరంగల్ ప్రెస్ క్లబ్ లో జరగబోయే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) మహాసభను విజయ వంతం చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, జిల్లా అధ్యక్షులు టీవీ.రాజు కోరారు.టిడబ్ల్యూజెఎఫ్ ప్రతినిధి బృందం సమక్షంలో మంగళవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మహాసభ జయప్రదం కావాలని ఆకాంక్షించారు. జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉందని తెలిపారు. మహాసభకు తప్పకుండా హాజరవుతానని తెలిపారు. **మహాసభకు ఫెడరేషన్ సభ్యులు కదిలి రాండి: ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు పిలుపు** ఈనెల 13న జరిగే ఫెడరేషన్ జిల్లా తృతీయ మహాసభకు ఫెడరేషన్ సభ్యులందరూ తప్పకుండా హాజరై జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు టీవీ రాజు పిలుపునిచ్చారు. హనుమకొండ బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఈ మహాసభ జరుగుతున్నట్లు తెలిపారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి. బసవపున్నయ్య, రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ తో పాటు రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడంతో పాటు భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పన చేయనున్నామన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగేలా ఫెడరేషన్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫెడరేషన్ నాయకులు అంతడుపుల శ్రీనివాస్, దామెర రాజేందర్, గిరెడ్డి అనిల్ రెడ్డి, దామెర వెంకటేష్, తోటకూర రామ్ దాస్, కొంద్రు దయాకర్, ఎం.శంకర్, ఎండీ భాష, ఈర్ల తిలక్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు ప్రమాదంగా మారిన చెట్ల కొమ్మలు...



**రామడుగు, జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం శ్రీరాములపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో చెట్ల కొమ్మలు ఏపుగా పెరిగి ఇప్పుడు ప్రమాదంగా మారాయి. ఇలా ఏపుగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలుపుతున్నారు. ఇట్టి విషయంపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన మా పరిధి కాదు అని చేతులెత్తేస్తున్నారు. పరిధిలో సాకుతో ప్రమాదం జరిగే వరకూ స్పందించరా అంటూ వాహనదారులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సాధించి ఏపూగా పెరిగిన కొమ్మలను తీసే విధంగా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



## కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో సొంతింటి కల సాకారం

**పరకాల, జూన్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదవారి సొంత ఇంటి కల నెరవేరుతోందని పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల తో.. పరకాల పట్టణం 14 వ వార్డులో లబ్ధిదారులు మీర్జా అక్బర్ అలీ బేక్ ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, 14 వార్డు తాజా మాజీ కౌన్సిలర్ మర్కా ఉమా రఘుపతి ఇందిరమ్మ కమిటీ సభ్యులు (పరకాల పట్టణ మాజీ మైనారిటిసెల్ అధ్యక్షుడు) MD అలీ, వార్డు ఆఫీసర్ ఉమాదేవి,కొక్కిరాల స్వాతి MD అమీనా, కొక్కిరాల తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి బోనాలు పట్నాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**రామడుగు,జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజక వర్గం రామడుగు మండలం చిప్పకుర్తి రామచంద్రపురం గ్రామం లో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి బోనాలు, పట్నాలలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకొని అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్ ను ప్రారంభించిన చొప్పదండి ఎమ్మెల్యేడాక్టర్ మేడిపల్లి సత్యం కరీంనగర్ బీసీ సెల్ అధ్యక్షుడుపులి ఆంజనేయులు గౌడ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ మాజీ మండల అధ్యక్షులు బొమ్మెర వేణి తిరుపతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జవాజి హరీష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేఖర్ జవాజి అజయ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుపురం పరుశురాం గౌడ్ రంగయ్య గౌడ కులస్తుడు పాల్గొన్నారు.



# హుజురాబాద్‌లో ఘనంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన వేడుకలు..







**హుజురాబాద్,జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):**మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ 60వ జన్మదిన వేడుకలు హుజురాబాద్ పట్టణంలో ఘనంగా జరిగాయి. యూత్ కాంగ్రెస్, హనుమాన్ దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో వేర్వేరు కార్యక్రమాలను నిర్వహించారు. హుజురాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి డాక్టర్ సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చల్లూరి విష్ణువర్ధన్, మేకల రాజ్ కుమార్, సందీప్, అరుణ్, మండలం ప్రధాన కార్యదర్శి పంజాల రాజు, అసెంబ్లీ జనరల్ సెక్రటరీ రేవంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు సంపత్, రామ్మోహ న్, సాయి, బన్నీ సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా, హుజురాబాద్ పట్టణంలోని హనుమాన్ దేవస్థానంలో ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, మరెన్నో పదవులు అధిరోహించి ప్రజలకు నిరంతరం సేవా కార్యక్రమాలు అందించాలని, ఎల్లవేళలా దేవుని కృప ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ పూజలు జరిపారు. దేవస్థానం చైర్మన్ కొలిపాక శంకర్, డైరెక్టర్లు బల్లు పున్నం చందర్, మాచర్ల నరేష్ గౌడ్, బూసరపు శంకర్, రమేష్, అలాగే కాంగ్రెస్ కార్యకర్తలు ఉప్పు శ్రీనివాస్, సొల్లు దశరథం, ఎర్ర నాగరాజు, గాలిబ్ నరేష్ పాల్గొన్నారు.

# పార్టీ కార్యాలయంలో ఘనంగా కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు



**హుజురాబాద్,జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ 60వ జన్మదిన వేడుకలు హుజురాబాద్కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఉన్నత పదవులు రావాలని ఆకాంక్షిస్తూనే, అధికార పక్షంపై తీవ్ర విమర్శలు చేశారు.హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ వేడుకలు నిర్వహించారు. పట్టణ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కేక్ కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మృదు స్వభావి, సేవా గుణం కలిగిన ప్రజా నాయకుడిగా అభివర్ణించారు. ఆయన ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లి, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత స్థాయి పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే, అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. ప్రజలు అధికార పార్టీ దుర్మార్గాలను గమనిస్తున్నారని, త్వరలోనే వారికి తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని, రాబోయే ఎన్నికల్లో అధికార పీఠాన్ని కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల, ,అధ్యక్షులు తిరుపతి, కిరణ్ కుమార్,హనుమాన్ దేవాలయం చైర్మన్ , శంకర్ ఏఎంసీ డైరెక్టర్స్, సదానందం. వార్డు అధ్యక్షులు, మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాయకురాలు లు తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ విగ్రహాలపై వివాదం

**• "రూ. 250 కోట్లు అవసరమా?": సామాజికవేత్త కాశెట్టి కుమార్**



**హుజురాబాద్,జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో సోనియా గాంధీ విగ్రహాల ఏర్పాటు ప్రతిపాదనపై తీవ్ర దుమారం రేగుతోంది. సామాజికవేత్త కాశెట్టి కుమార్ ఈరోజు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో సోనియా గాంధీ విగ్రహానికి రూ. 25 లక్షల చొప్పున మొత్తం రూ. 250 కోట్లు ఖర్చు చేసేందుకు ప్రైవేట్ టెండర్లు పిలిచే అవకాశం ఉందని వచ్చిన వార్తలపై అభ్యంతరం వ్యక్తం చేశారు."ఒకవైపు జీతాలు లేవని, అప్పు పుట్టలేదని ప్రభుత్వం అంటున్నప్పుడు, రూ. 250 కోట్లు ఖర్చు చేసి సోనియా గాంధీ విగ్రహాలు పెట్టడం ఎంతవరకు సమంజసం?" అని కాశెట్టి కుమార్ ప్రశ్నించారు. మిస్ వరల్డ్ పోటీలకు కూడా భారీగా ఖర్చు చేశారని ఆయన ఆరోపించారు. **"బతికున్నప్పుడు విగ్రహాలా?"** సోనియా గాంధీ బతికి ఉండగానే విగ్రహాలు ఏర్పాటు చేయడంపై కాశెట్టి కుమార్ అభ్యంతరం వ్యక్తం చేశారు. "బతికి ఉన్నప్పుడు విగ్రహాలు చేయడం సరైన పద్ధతి కాదు. కాంగ్రెస్ నాయకులే చాలామంది సోనియా గాంధీకి బతికున్నప్పుడు విగ్రహాలు చేయవద్దని నాకు ఫోన్ చేసి చెబుతున్నారు," అని ఆయన తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని ఆలోచించాలని ఆయన కోరారు. **అవసరం లేని ఖర్చు, ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టాలి.** విగ్రహాల ఏర్పాటుకు బదులుగా ఆ నిధులను పేద పిల్లల స్కూళ్ల నిర్మాణానికి, అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వడానికి ఉపయోగించవచ్చని కాశెట్టి కుమార్ సూచించారు. "నిన్న విదేశాల నుంచి వచ్చిన అందగత్తెల పోటీలకు, వారికి బనాయించడం, చేతులు పిసుక్కోవడం వంటి రిమార్కులు వస్తున్నాయి. ఇవన్నీ చాలా చెడ్డ విషయాలు," అని ఆయన తీవ్రంగా విమర్శించారు.సోనియా గాంధీ విగ్రహాలకు బదులుగా సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, పొట్టి శ్రీరాములు, భగత్ సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని కాశెట్టి కుమార్ డిమాండ్ చేశారు. "వారు మన దేశానికి సేవ చేశారు. అటువంటి విగ్రహాలు పెట్టండి," అని ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

# ట్రైనింగ్ ఎస్సై భార్గవ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు: దళిత సంఘాల విజయం, తక్షణ అరెస్టుకు డిమాండ్

**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చైర్మన్ తిప్పారత్ సంపత్**




**హుజురాబాద్,జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చైర్మన్ తిప్పారత్ సంపత్ మాట్లాడుతూ, బత్తుల మహేందర్‌పై జరిగిన దాడి కేసులో గత నెల నుండి ప్రజా సంఘాలు, పౌర సంఘాలు, దళిత సంఘాలు చేసిన ఫిర్యాదులను మన్నించి, సోమవారం ఎస్సై భార్గవ్‌తో పాటు మరో ఇద్దరు కానిస్టేబుల్‌లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం దళిత జాతి విజయంగా అభివర్ణించారు. సంపత్ మాట్లాడుతూ, అణగారిన వర్గాలపై దాడి చేస్తే రాజ్యాంగం ప్రకారం, చట్ట ప్రకారం సామాన్యులైనా, పోలీస్ అధికారులైనా ఒకే చట్టం వర్తిస్తుందని ఈ కేసు రుజువు చేసిందని పేర్కొన్నారు. ఈ కేసును పారదర్శకంగా విచారణ జరిపి, వెంటనే నిందితులను అరెస్టు చేయాలని, ఎస్సై భార్గవ్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర పోలీసులపై తమకు అపారమైన గౌరవం, నమ్మకం ఉన్నాయని, ఫ్రెండ్లీ పోలీసులు సమస్యలను త్వరగా పరిష్కరిస్తారని ప్రజలకు నమ్మకం ఉందని సంపత్ అన్నారు. కాబట్టి, ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వెంటనే కాలయాపన చేయకుండా, భార్గవ్‌ను, ఇద్దరు కానిస్టేబుల్‌లను ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు కింద అరెస్టు చేయాలని కోరారు.ఇకపై ఇలాంటి సంఘటనలు జరిగితే దళిత జాతి చూస్తూ ఊరుకోదని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఏకమయ్యే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. పోలీసులు తమ చట్ట పరిధిలో, ధర్మం ప్రకారం, రాజ్యాంగానికి లోబడి ఉద్యోగాలు చేయాలని విన్నవించారు.సోమవారం రాత్రి ఎఫ్ఐఆర్ నమోదు అయిందని, ఎఫ్ఐఆర్ కాపీ కూడా తమకు అందిందని సంపత్ తెలిపారు. ఎస్సై భార్గవ్‌ను వెంటనే సస్పెండ్ చేయకుంటే, దళిత జాతి ఉద్యమాలు చేపట్టే పరిస్థితి వస్తుందని అన్నారు. తాము పోలీసులు తమ పక్షాన ఉంటారని పూర్తి స్థాయిలో నమ్ముతున్నామని, ట్రైనింగ్ ఎస్సై అయిన భార్గవ్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. పోలీసులు తొలగించని పక్షంలో న్యాయపరంగా హైకోర్టులో కేసు వేస్తామని సంపత్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో బాధితుడు బత్తుల మహేందర్‌తో పాటు ఎంఆర్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారం రామచంద్రం, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు తునికి వసంత్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చల్లూరి రాహుల్, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్ తో జరిగిన ఆపరేషన్ సింధు యుద్ధ వీరుడికి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం



**హుజురాబాద్,జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):**దేశ రక్షణ కోసం అహర్నిశలు శ్రమించే సైనికులకు మనం ఎంత చేసినా తక్కువే. అలాంటి త్యాగధనులను స్మరించుకుంటూ, పాకిస్థాన్‌తో జరిగిన ఆపరేషన్ సింధు యుద్ధంలో పాల్గొని దేశం గర్వించదగ్గ రీతిలో సేవలందించిన కరీంనగర్ జిల్లా, హుజూరాబాద్ మండలం, కనుకుల గిద్దకు చెందిన జవాన్ తిరుపతికి హుజూరాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. ఈ సన్మాన సభకు మున్సిపల్ కమిషనర్ కే సమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై, జవాన్ తిరుపతికి శాలువా కప్పి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, "దేశ సరిహద్దు ల్లో మన సైనికులు పడుతున్న కష్టాలు, చేస్తున్న త్యాగాలు వెలకట్టలేనివి. వారి ధైర్యసాహసాల వల్లే మనం ప్రశాంతంగా జీవించగలుగుతున్నాం. జవాన్ తిరుపతి వంటి వీరులను సన్మానించుకోవడం మనందరి బాధ్యత, అదృష్టం కూడా" అని అన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వర్ధినేని రవీందర్రావు, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే హరి ప్రసాద్, కార్యదర్శి మతిన్, ఉపాధ్యక్షుడు మండల యాదగిరి, మాజీ కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముత్యం రమేష్ తదితరులు పాల్గొన్నారు. వీరంతా జవాన్ తిరుపతికి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ, "మా అసోసియేషన్ సామాజిక సేవతో పాటు, దేశం కోసం పోరాడిన వీరులను సత్కరించుకోవడానికి ఎప్పుడూ ముందుంటుంది. జవాన్ తిరుపతి వంటి స్ఫూర్తిదాయక వ్యక్తులను సన్మానించడం మాకు గర్వకారణం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జవాన్ తిరుపతికి జేజేలు పలికారు. ఈ సన్మానం జవాన్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, యువతలో దేశభక్తిని పెంపొందిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు

# ఖబర్దార్ బత్తుల రాణి రేగ కళ్యాణి గురించి మాట్లాడే అర్హత కానీ, ఆ స్థాయి కానీ నీకు లేవు

**- మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి**



**ములుగు జిల్లా,జూన్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో గోవిందరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి మాట్లాడుతూ బత్తుల రాణి మేము కాళేశ్వరం ప్రాజెక్టు ఎన్ని బ్యారేజీలు ఎన్ని రిజర్వాయర్లు ఎన్ని సబ్ స్టేషన్లు ఎన్ని పంపు హౌసులు ఎన్ని కిలోమీటర్ల సొరంగాలు ఎన్ని కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్ ఎన్ని కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్ ఎన్ని టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ ఎన్ని మీటర్ల ఎత్తుకు లిఫ్ట్ ఎన్ని టీ ఎంసీల నీటి వినియోగం గురించి మేము అడగలేదు మా జిల్లా అధ్యక్షురాలు అడిగింది కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ములుగు జిల్లాకు వచ్చిన నీరు ఎంత..? ములుగు జిల్లాలోని ఏ మండలానికి పంటల కోసం సాగు నీరు లేకపోతే అందించింది అనేది చెప్పండి ములుగు జిల్లాలోని ఏ మండలంలో సాగునీరు లేక పంటలు ఎండిపోతే కాళేశ్వరం ప్రాజెక్టు నుండి ఎన్ని నీళ్లు అందించారో చెప్పండి అని అడిగితే బత్తుల రాణి అత్యుత్సాహంతో కాళేశ్వరం లోతు పొడవు ఎత్తు గురించి చెప్పడం హాస్యాస్పదంగా ఉంది సరే బత్తుల రాణి కాళేశ్వరం ప్రాజెక్టు మీరు దగ్గర ఉండి కట్టినట్లు మాట్లాడారు కదా బ్యారేజీలు లిఫ్టులు రిజర్వాయర్లు గురించి మేము లిఫ్టులు రిజర్వాయర్ల గురించి అడగట్లే గోవిందరావుపేట మండలంలోని ఎన్ని ఎకరాల పంట పొలాలకు ఎన్ని టిఎంసీల నీరు అందించింది చెప్పాలి అని డిమాండ్ చేశారు కొత్త బిచ్చగాల్లు పొద్దు ఎరగరు అన్నట్లు మాట్లాడితే సరిపోదు అని మేము ఎవరిని విమర్శించట్లేదు అని ప్రశ్నలు అడుగుతున్నాం అంతే మీకు మీరే జబ్బలు చర్చుకుని విమర్శిస్తున్నారు అంటే ఎట్లా మేము అడిగింది కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ములుగు జిల్లాకు ఒరిగింది ఏంటి కేసీఆర్ మేడిగడ్డ వారి స్వంత భూములను పంట పొలాలుగా మార్చుకోవడానికి కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ఘనత కేసీఆర్ ది కేసీఆర్ కి నిజంగా నమ్మకం ఉంటే నిజంగా తప్పు చేయలేదని భావిస్తే పి.సి. ఘోష్ కమిషన్ ముందు హాజరయి ఏం చేశాడో చెప్పమను అంతే కానీ ప్రజల భావోద్వేగాలతో ఆటలాడుతూ కెసిఆర్ కి మద్దతుగా జనాన్ని కూడగట్టడం ఎందుకు? తెలంగాణ భవన్ దగ్గరికి జనాలు తరలి రావడం ఎందుకు మీ బడే నాగజ్యోతి నాయకురాలు అవడం కోసం సీతక్క ని కావాలని విమర్శిస్తుంది ముందు మీరు అది తెలుసుకోండి కనీసం మా జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి అడిగిన ప్రశ్న ఏంటిది అనేది అయిన క్షుణ్ణంగా చదివి సమాధానం ఇవ్వండి బత్తుల రాణి ఏది పడితే అది మాట్లాడతా అంటే సహించేది లేదు ఇంకోసారి మా జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి గురించి మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదు గత పది సంవత్సరాల బి.ఆర్.ఎస్.పార్టీ పాలనలో దళిత ముఖ్యమంత్రి ఏమైంది దళితులకు మూడు ఎకరాల భూమి ఏమైంది కేజీ టూ పీజీ ఉచిత విద్య ఏమైంది గిరిజన మరియు మైనారిటీలకు 12% రిజర్వేషన్ ఏమైంది హైదరాబాద్ నగరాన్ని డల్లాస్ వరంగల్ నగరాన్ని ఇస్తాంబుల్ చేస్తా అన్న కెసిఆర్ హామీ ఏమైంది మూసి నది సుందరీకరణ చేస్త అని చెప్పిందే కేసీఆర్ అది గుర్తు పెట్టుకుని మాట్లాడండి ఇంటికో ఉద్యోగం ఇస్తానని నమ్మించి యువత భవిష్యత్తును నాశనం చేసింది కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఫీజ్ రీ ఇంబార్సుమెంట్ ఇచ్చి పేద విదార్థులకు ఉన్నత చదువులు చదువుకునే వెసులుబాటు కల్పిస్తే, బి.ఆర్.ఎస్. పార్టీ ఫీజ్ రీ ఇంబార్సుమెంట్ తొలగించి పేద విద్యార్థులకు ఉన్నత చదువు లేకుండా చేసిన మూర్ఖుడు కేసీఆర్ రైతులకు పంట రుణమాఫీ చేస్త అని నమ్మించి మోసం చేసింది కేసీఆర్ ఉచిత ఎరువులు ఇస్తానని రైతులను నమ్మించి మోసం చేసింది కేసీఆర్ ధరణి పేరుతో ప్రజా ధనాన్ని వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు పంచి పెట్టింది కేసీఆర్ బత్తుల రాణి మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం లోతు ఎంత పొడవు ఎంత కాకుండా ములుగు ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఏం ఒరిగిందో చర్చకు రండి బహిరంగ చర్చకు నేను సిద్ధం మీరు సిద్ధం అయితే రండి గోవిందరావుపేట మండల కేంద్రంలో కూర్చొని లెక్క తేల్చుకుందాం అంతేకాని ప్రజా నాయకురాలు సీతక్క ని మా జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి గురించి మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదు ఖబర్దార్ బత్తుల రాణి త్యాగాలు ఒకరివి భోగాలు కల్వకుంట్ల కుటుంబానికి తెలంగాణ రాష్ట్రం కోసం నిప్పంటించుకుని అమరుడు అయిన శ్రీకాంత చారి తల్లి కి ఎందుకు ఒక్క ఎమ్మెల్సీ పదవి కూడా ఇవ్వలేదు అదే కెసిఆర్ తన కూతురు కవిత ఓడిపోతే వెంటనే ఎమ్మెల్సీ చేసిండు.. మరి శ్రీకాంత చారి తల్లి కి ఎందుకు ఎమ్మెల్సీ ఇవ్వలేదు తెలంగాణ రాష్ట్రంలో బి.ఆర్. ఎస్.పార్టీ అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రం అప్పుల కుప్పగా మార్చిన ఘనత కేసీఆర్ ఇప్పటికీ అయిన బత్తుల రాణి సమాధానం చెప్పాలి అని అన్నారు